తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం డిసెంబర్ 7 2025 | సంపుటి :03 | సంచిక :157 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

## డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా
# లోక్‌సభలో బిల్లు



- డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు.
- ఇది డీప్‌ఫేక్ కంటెంట్ కట్టడికి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించే ప్రైవేట్ మెంబర్ బిల్లు.
- శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

2లో

## అమెరికా ప్రమాదంలో
## హైదరాబాద్ యువతి మృతి



2లో

- శోకసంద్రంలో కటుఉంబ సభ్యులు

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్..
# డిసెంబర్ 10 నుంచి చర్చలు





దిల్లీ: భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10 నుంచి ప్రారంభం కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై దృష్టి సారించనున్నారు.దిల్లీలో జరగబోయే ఈ చర్చలకు యూఎస్ తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విట్జర్ పాల్గొననున్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అగ్రరాజ్య ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. అనంతరం సెప్టెంబరు 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని బృందం అమెరికాకు వెళ్లింది.

పేజి 2లో

# ఎస్ఎల్‌బీసీ పూర్తి
# చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం





- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్ల మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేజి 2లో

# ప్రయాణికుల డబ్బు
# వెంటనే వెనక్కి

ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు



2లో..

## విదేశీ చట్టాలను మనదేశంలో
# ఎలా తెస్తారు



2లో..

- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

## గాంధీ నెహ్రూలపై
## దుష్ప్రచారం

- విష్రప్రచారం చేస్తున్న బిజెపి
- మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



2లో

# ఏపీలోని పట్టణాలకు
# రూ. 281కోట్ల నిధులు

- జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల



అమరావతి,డిసెంబం6(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పేజి 2లో

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



2లో..

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. డిసెంబర్ 10 నుంచి చర్చలు

మొదటి పేజీ తరువాయి

**రూపాయి పతనం.. నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు**

ఈ క్యాలండర్ ఏడాదిలోనే అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఇటీవల వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. అందులో భారత ఎగుమతిదారులకు లబ్ధిచేకూరేలా సుంకాల అంశాన్ని కూడా ప్రస్తావిస్తామని తెలిపారు. అలాగే టారిఫ్‌ల సమస్య పరిష్కారానికి ఓ దఫా.. పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు జరుపుతామని చెప్పారు.

2025 డిసెంబరు నాటికి వాణిజ్య చర్చలు పూర్తి కావాలని ఇరు దేశాలు నిర్దేశించుకున్నాయి. ఆ దిశగా ఇప్పటి వరకు ఆరు విడతలు సమావేశం అయ్యారు. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 191 బిలియన్ డాలర్లుగా ఉంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

## సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు

**ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు**

దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే దిల్లీ – బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై – దిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా దిల్లీ – ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై – శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.దిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి దిల్లీ–హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన దిల్లీ–చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, దిల్లీ–హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

# ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

**– ఆఫ్రికాలోని మాలిలో ఘటన**

ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. అయితే గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎం అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు

# ఎస్ఎల్‌బీసీ పూర్తి

## చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని

విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటుపలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే

ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. 'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసించేవారని.. వారి త్యాగాలను మరిపించడానికి బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా లోక్‌సభలో బిల్లు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత కృత్రిమమేధ యుగంలో చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. ఈ డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లు లోక్‌సభ ముందుకువచ్చింది. ఇలాంటి కంటెంట్ కట్టడికి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేలా ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రతిపాదించారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ డీప్‌ఫేక్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇలాంటి కంటెంట్ రూపొందించేందుకు వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలన్నారు. 'వేధింపులు, మోసం, తప్పుడు సమాచారం కోసం డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం పెరిగిపోయింది. దీని నియంత్రణకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలి' అని శిందే అన్నారు. దురుద్దేశంతో ఇలాంటి కంటెంట్‌ను సృష్టించినా లేదా ఫార్వర్డ్ చేసినా అలాంటివారికి శిక్షలు పడాలన్నారు. వ్యక్తిగత గోప్యత, జాతీయ భద్రతగురించి ప్రస్తావించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డీప్‌ఫేక్ (%ణవవజూట్ఖుఎవ%) టెక్నాలజీ సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరినీ కలవరపెడుతోంది. ఈ డీప్‌ఫేక్‌ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రధాని మోదీ కూడా గతంలో దీనిపై ఆందోళన వ్యక్తంచేశారు. డీప్‌ఫేక్ వీడియోలు సమాజానికి పెనుముప్పుగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు.

# అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్,అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది.స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పని చేశారు. జయాకర్ కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సెటిల్ అయింది.జోడిమెట్లలో నివాసం ఉంటోంది. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు.13 మందిలో ఉడుముల సహజా రెడ్డి కూడా ఉంది. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది. అధికారులు ఆమె మరణ వార్తను జోడిమెట్ల వెంకటాపూర్ రోడ్డులోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. సహజారెడ్డి మరణ వార్త తెలిసి కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. అమెరికాలోని భారత ఎంబసీ సహజారెడ్డి మరణంపై దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసింది. వారితో సంప్రదింపులు జరుపుతోంది. అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

# ఫ్యూచర్ సిటీ ప్రాంతం ని పరిశీలించిననిర్మలా జగ్గారెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ ప్రాంతంలోని గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి ఈ నెల 8,9 వ తేదీలలో ఫ్యూచర్ సిటీ వేదిక గా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాటు పనులను టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్స్ , 500 కు పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటం తో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసి ఎండి శశాంక్, సీఈ రవి కుమార్, ఈడి పవన్ , పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు , పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో కుల వ్యత్యాసాలు,మత విద్వేషాలు: సాంబత్తుల చంటి





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/పెదపూడి):**
కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన ధ్రువతార డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి అన్నారు. శనివారం పెదపూడి మండలం కరకుదురు, కాంద్రేగుల లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సాంబత్తుల చంటి, వైసిపి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను పునాదిగా చేసుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన సాగిందని అన్నారు. పీటలు ప్రభుత్వంలో మత విద్వేషాలు, కుల వ్యత్యాసం రోజురోజుకు పెరుగుతున్నాయని సాంబత్తుల చంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి మండ రాజారెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నాగమల్ల వీరభద్ర రావు, వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్నబాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వాసంశెట్టి మాధవ, సుందరపల్లి వీరభద్రం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం: మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం అనపర్తి వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ కనుసన్నల్లో రెడ్బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే సత్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి సర్పంచ్ వారా కుమారి, ఇమ్మంది విజయ కుమారి, కొండేటి భీమేష్,తేతలి రామకృష్ణారెడ్డి, కొమ్మరి అబ్రహం, తిరగటి శివ, వైస్ ఎంపీపీ కర్రి దాసు, రవికుమార్, డేవిడ్ రాజ్, బండారు శ్రీనివాస్, కర్రి గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డేపల్లి పాండురంగారావు పుట్టినరోజు వేడుకలు...

**శాలువాతో సత్కరించి ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ప్రాంతానికి చెందిన వడ్డేపల్లి పాండురంగారావు జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా పాండురంగారావు కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు పాండురంగారావుని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు వారి మిత్రులు తదితరులు పాల్గున్నారు.

# కవిత రేపటి తెలంగాణ రాష్ట్ర భవిత

**– డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

**( తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి )**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
మహాభారతం లో అవమానాన్ని, రామాయణం లో అనుమానాన్ని, మను స్మృతి లో ఆంక్షలను, ఈ కలి యుగంలో వివక్షతలను, భరిస్తూ నివురు గప్పిన నిప్పుల రగులుతు, ఆంక్షలను తెంపుకొని, అవమానలను దాటుకొని, అనుమానలను నివృతి చేసుకొని వివక్షతను భరిస్తూ కుట్రలను కుతంత్రాలను పటా పంచలు చేస్తూ ఒక మహిళా రానించటానికి, రేపటి భానుడై ఉదయించటానికి ఇన్ని సవ్వాళ్లను సవాల్ చేస్తూ ముందుకు సాగాల్సి వస్తుంది.

. ఇదే ఇప్పుడు కల్వకుంట్ల కవిత చేస్తున్నది. సొంతం అనుకున్న పార్టీ, నా అనుకున్న కుటుంబ సభ్యులు, వారి ఆస్తిత్వాలకోసం, అధికారం కోసం ఆడబిడ్డ మీద అనేక కుటిల కుట్రలు చేసి రాజకీయ వికృత క్రీడాలో అదృష్య అస్త్రలుగా మారి బలవంతం గా కెసిఆర్ కి పేగు బంధాన్ని దూరం చేసారు, పార్టీతో ఇరవై ఏండ్ల బంధాన్ని బలవంతం గా పాతర వేసి పార్టీ నుండి కవిత ను నెత్తివేశారు

. ఇప్పుడు BRS పార్టీ ఓ కుట్రదారుడి కబంద హస్తల్లో చిక్కుకపోయి ఉన్నది, ఆ కుట్రదారే కవిత తన పని తాను చేసుకుంటూ జనం కోసం జనం సమస్యయలకోసం నడుం బిగించి జనం లోకి వెళ్ళింది కవిత. జనం బాటలో కవిత కు జనం లో వస్తున్న స్పందన తో వెన్నులో వణుకు పుట్టిన ఈ కుట్రదారులే పెయిడ్ వర్కర్స్ తో సామాజిక మాధ్యమాల్లో వెర్రి పోస్ట్స్ పెట్టించి కవిత ను పలాచన చేయాలనీ ఒక మహిళ అనేది కూడా చూడకుండా కౌరవ దాడి చేస్తున్నారు

. కవిత పార్టీ వ్యతిరేకం గా పని చేస్తుంటే నే మీము చర్యలు తీసుకున్నాం అని దొంగ సాకులు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమయం లో కొన్ని కఠోర వాస్తవాలు ప్రజలకు, తెలంగాణ సమాజానికి తెలియాల్సిన అవసరం ఉన్నది, కవిత వారి తండ్రి కి రాసిన లేఖ లీకు మొదలు, జరిగిన పరిణామాలు ప్రకంపణలు పార్టీ కవిత విషయం లో ఎం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించిందో BRS పార్టీ సమాధానం చెప్పాలి. దిద్దుబాటు చర్యలు లేకపోగా కవితను రెచ్చగొట్టేలా తన సహనం ఆత్మగౌరవం మీద దెబ్బ తగిలేలా జగదీశ్వర్ రెడ్డి తో ఆమె గురుంచి మాట్లాడుడు సమయం వెస్ట్ అని పలచన చేసి మాట్లాడించిది ఎవరు? మేధావి ముసుగు లో దాకున్న వి ప్రకాష్ తో కవిత వ్యక్తిగత జీవితం మీద దాడి చేపించింది ఎవరు? పోనీ పార్టీ కి తెలియకుండా జరిగింది అని ఒక్క క్షణం అనుకుందాం మరి పార్టీ ఎందుకు స్పందించలేదో సమాదానం చెప్పాలి, ఒక బెస్ట్ పార్లమెంటరీయన్ ఒక BRS పైన తీన్మార్ మల్లన్న అసహ్యంగా మాట్లాడినప్పుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ BRS, హరీష్ రావు లు మహిళా నాయకులు ఎందుకు స్పందించలేదో BRS సమాధానం చెప్పగలదా? తెలంగాణ అనే ఒక బలమైన కాజ్ తో ఉద్యమించిన పార్టీ తెలంగాణ అనే పదాన్ని దూరం చేసుకుంటే అక్షేపించటం కవిత చేసిన తప్పు? కేవలం కొంతమంది గుత్తాదీపత్యం ల కాకుండా అందరికి యాక్సెస్ ఉండాలి కెసిఆర్ తో అని కోరుకోవటం కవిత చేసిన తప్పు? కెసిఆర్ కండ్లకు గంతలు కట్టి కొంతమంది నాయకులు అవినీతి కి పాల్పడుతున్నారని వారి గురుంచి మాట్లాడి ప్రక్షాళన చేసుకోవాలి అని తెలియచేయటం కవిత చేసిన తప్పు? వ్యక్తులను విమర్శిస్తే వ్యవస్థ నుండి బలవంతంగా ప్రణాళిక బద్దంగా కవిత ని నెట్టి వేసిన మాట వాస్తవం కాదా? కవిత అమెరికా పర్యాటన్లో ఉన్నప్పుడు దొంగ దారిలో కార్మిక చట్టాలను కూడా గౌరవించకుండా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి %ది+ఖా% అధ్యక్షురాలిగా ఉన్న కవిత ను కుట్ర లకు పాల్పడి తొలగించింది ఎవరు? ఇవ్వన్నీ చేసి కవిత ఎవరో చేతిలో పావుగా మారింది అని సత్య దూరమైనా ఆరోపణలు చేస్తూ శూనకానదం పొందుతున్నది వాస్తవం కాదా? అందుకే కవిత BRS లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు అని నొక్కి వక్కనించారు దాన్ని నిజం చేస్తూ కవిత ని బయటకు పంపి జబ్బలు చెరుచుకుంటున్న కుట్రదారులకు కవిత నిద్ర లేని కాల రాత్రులను మిగిల్చుతూ జనం బాట పట్టి జనం లో ఉంటున్నారు కవిత

నాడు పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ ని ఎదుర్కో లేక బీజేపీ కేంద్రం ఆడిన రాజకీయ వికృత క్రీడాలో చెయ్యని నేరానికి కవిత ఆరు నెలల జైలు జీవితాన్ని నిర్భదాన్ని ఎదురుకొన్నారు పార్టీ కోసం నాయకుని కోసం అంతటి కష్టాన్ని అనుభవించిన నాయకురాలు కవిత. త్యాగం కవిత ది భోగం ఇంకొకరిది ల BRS లో రాజకీయాలు మారిపోయాయి కెసిఆర్ స్వయంగా బయటకొచ్చి ఇది రాజకీయ ప్రేరేపిత కేసు ఇందులో మన్ను కూడా లేదు నా బిడ్డ కడిగిన ముత్యం ల బయటకు వస్తది అని అన్నారు నాడు వారు చేసిన వాఖ్యలను కూడా దిక్కరించే ధైర్యం ఈరోజు నిరంజన్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డిలకు మిగితా కొంతమంది నాయకులకు ఎక్కడినుండి వచ్చింది అంటే కెసిఆర్ నాయకత్వం నుండి చే జరిపోయి హరీష్ రావు చెప్పు చేతుల్లోకి పోయిన నాయకులే ఈరోజు కవిత గురుంచి మాట్లాడుతున్నరు అంటే BRS పార్టీ ఎవరి చేతిలోకి వెళ్లి పోయిందో ప్రజలు తెలంగాణ సమాజం అవగతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది

. ఇన్ని అవంతరాలు తనకు సృష్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న వెరువ కుండా తాను నమ్ముకున్న ప్రజలకోసం మొక్కవోణీ విశ్వాసం తో కవిత తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు

సృష్టి లో చలనం ఉన్నది ఏది ఆగిపోకూడదు, పారే నది, వీచే గాలి, ఊగే చెట్టు, ఉదయించే సూర్యుడు, అనుకున్నది సాదించాలి నీలో ప్రవహిస్తున్న రక్తం తో సహా ఏది ఆగిపోకూడదు అన్న మహా కవి శ్రీ శ్రీ గారి మాటలు స్ఫూర్తి గా జనం లోకి వెళ్లి జన నాయకి గా మారి ప్రజల గొంతుక అయ్యి ప్రశ్నిస్తున్నది కవిత,

రాజకీయ ప్రాతినిధ్యం జాగృతి కి లేక పోయిన, ప్రజా ప్రాతినిధ్యం వహిస్తూ ఉద్యమకారులకు, రైతులకు, నిరుద్యోగులకు, ఉద్యగులకు, మహిళలకు విద్యార్థులకు, కార్మిక,శ్రామిక వర్గాలకు భరోసా నిస్తూ అన్ని వర్గాలను కలుపుకుంటూ జనం బాట ద్వారా తాను అనుకున్న లక్షయ సాధన కోసం, కాంగ్రెస్ పాలనలో పొక్కిలై పోయిన తెలంగాణ ప్రజల, బీసీ ల బ్రతుకుల్లో వెలుగు దివ్వెల దారి చూపెడుతున్నది కవిత అక్క

నిరుద్యోగుల్లో కవిత అంటే ఒక భరోసా, ఉద్యమకారుల్లో కవిత అంటే ఒక ధైర్యం, మహిళలకు కవిత అంటే మనో ధైర్యం నింపుతూ కవిత రేపటి తెలంగాణ రాష్ట్ర భవిత అయి నడుస్తుంది

మహిళ అంటేనే ఓ చైతన్య దీప్తి, ఒడిని ని కూడా బడిగా మార్చి ఉపాధ్యాయురాలిగా విద్య బుద్దులు నేర్పిన సావిత్రి బాయి కవిత రూపం లో ఉన్నది, ఆడది అంటే అబలా కాదు ఆది శక్తి స్వరూపిణి అని ఆడవారి పైన అమానుషలను ఖండించి సభల అయి ఒక నిర్భయ ల నిలబడింది కవిత,

యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత అంటారు స్త్రీ ని ఎక్కడైతే పూజిస్తారో ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అంటారు అలాంటి కర్మ భూమి నా దేశం. ఇలాంటి నేలన ఒక స్త్రీ మూర్తికి BRS లో జరిగిన అవమానం కుట్రదారులు చేసిన కుట్రలతో ఆ పార్టీలో మహిళలకు ఇచ్చే గౌరవం ,ప్రాధాన్యత కవిత విషయం తో తేట తెల్లం అయ్యింది. దేవతలు లేని చోట దయ్యాలే ఉంటాయి అన్నట్టుగా BRS పార్టీ దిన దిన గండంగా రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి లు దాపూరించాయి. ఇక ముందున్న లక్ష్యం ఒక మహిళా గా ఈ రాష్ట్ర రాజకీయ ముఖ స్వరుపాన్ని మార్చి వీరి అహంకారన్ని నేల రాయాలి, అది కవిత కే సాధ్యం అని విశ్లేషకులు జనం నమ్ముతున్నారు

# మూడో అంతస్తు పై నుండి పడి ఊపిరితిత్తుల్లో గుచ్చుకుపోయిన ఇనుప రాడ్లు...

**– అత్యవసర శస్త్రచికిత్సతో ప్రాణాలు కాపాడిన అమోర్ ఆస్పత్రి వైద్యులు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నగరంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం మూడో అంతస్తు నుంచి నవీన్ కుమార్ అనే ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు పడిపోయాడు. అతడి ఊపిరితిత్తుల్లోకి ఇనుప రాడ్లు గుచ్చుకుపోయి, వాటికి రంధ్రం పడింది. ఆ కార్మికుడికి అమోర్ ఆస్పత్రి వైద్యులు రికార్డు సమయంలో అత్యవసర శస్త్రచికిత్స చేసి, అతడి ప్రాణాలు నిలబెట్టారు.

42 ఏళ్ల వయసున్న నవీన్ కుమార్‌ను ఆస్పత్రికి తీసుకొచ్చేసరికి అతడి శరీరం నుంచి రెండు ఇనుప రాడ్లను తొలగించాల్సి ఉంది. అప్పటికే అతడు స్పృహ కోల్పోయాడు. అతడి రక్తపోటు కేవలం 50/30 మాత్రమే ఉంది. ఇక ఆక్సిజన్ శాచ్యురేషన్ అయితే కనీసం లెక్కలకు కూడా అందనంత తక్కువగా ఉంది. అతడి హృదయం వద్ద పెద్ద గాయం ఉండడం, అందులోంచి గుండె, ఊపిరితిత్తులు కూడా కనిపిస్తుండడం, దాదాపు 2-3 లీటర్ల వరకు రక్తం పోవడం, ఊపిరితిత్తులకు ఛాతీ గోడకు మధ్య రక్తం గడ్డకట్టడం, ఊపిరితిత్తులకు రంధ్రం పడడం వంటి పలు సమస్యలు అతడికి ఉన్నాయి.

ముందు ఆస్పత్రి వర్గాలు అత్యవసరంగా అతడిని వెంటిలేటర్ మీద పెట్టారు. శరవేగంగా రక్తం ఎక్కించి, రీససిటేషన్ చేశారు. గాయం చాలా పెద్దగా ఉన్నట్లు సీటీ స్కానింగ్‌లో తెలిసింది. దాంతో వెనువెంటనే అతడిని ఆపరేషన్ థియేటర్‌కు తరలించారు.

వైద్యులు అతడికి అత్యవసరంగా థొరకాటమీ శస్త్రచికిత్స చేశారు. అతడి ఎడమ ఊపిరితిత్తిలోని శ్వాసకోశం పూర్తిగా ధ్వంసమైపోయింది. దాంతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. కానీ రక్తస్రావం చాలా ఎక్కువగా ఉండడంతో నవీన్ రక్తపోటు మరింతగా పడిపోసాగింది. ఫలితంగా రక్తం మరింత ఎక్కించారు. ఒక ఊపిరితిత్తి మాత్రమే పనిచేస్తుండడంతో దాన్ని రక్షించేందుకు వెంటిలేషన్ వ్యూహాలను అమలుచేశారు. అతడికి ఆక్సిజన్ ఏమాత్రం అందకపోతున్నా కూడా మెదడు, ఇతర కీలక అవయవాలు ఏవీ దెబ్బతినకుండా వైద్యబృందం చాలా కష్టపడింది.

ఈ కేసు సంక్లిష్టత గురించి అమోఆర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి మాట్లాడుతూ మేం చికిత్స చేసిన వాటిలో ఇది అత్యంత సంక్లిష్టమైన, సమస్యాత్మకమైన ట్రామా కేసు అన్నారు. నవీన్‌కు తగిలిన గాయాలన్నీ ప్రాణాంతకమే ప్రతి నిమిషం చాలా విలువైనదనీ దాంతో మా అత్యవసర, సర్జికల్, ఎనస్థీషియా, క్రిటికల్ కేర్ బృందాల్లోని వైద్యులందరూ అద్భుతమైన సమన్వయంతో పనిచేసి అతడి ప్రాణాలు కాపాడారు అన్నారు. ప్రపంచస్థాయి ట్రామాకేర్ సదుపాయాలు, సరైన సమయానికి చికిత్స అందించాం అనడానికి అతడి ప్రాణాలు నిలబడడమే నిదర్శనం అని పేర్కొన్నారు. ఇప్పుడతడు కోలుకుని సాధారణ జీవితం గడపడం మాకెంతో ఆనందాన్నిస్తోందని తెలిపారు. అతడికి చికిత్స చేసిన వైద్యబృందంలో శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ పూజిత, ఎమర్జెన్సీ బృందానికి చెందిన డాక్టర్ నందీప్, డాక్టర్ అశోక్, క్రిటికల్ కేర్ విభాగ నిపుణులు డాక్టర్ ప్రత్యూష, ఎనస్థీషియా నిపుణులు డాక్టర్ జగదీష్ కీలకంగావ్యవహరించారు.

# సాయి ఈశ్వరా చారి మృతదేహానికి నివాళులు అర్పించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**– కుటుంబ సభ్యులకు 25 వేల ఆర్థిక సహాయం అందచేసిన ప్రేమ కుమార్...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జగద్గిరిగుట్టలో 42% బీసీ రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలని అర్పించిన సాయి ఈశ్వరా చారి పార్థిక దేహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కుత్బుల్లాపూర్ ఇంచార్జి నందగిరి సతీష్ లు నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అమరవీరుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయంగా ప్రేమ కుమార్ కుటుంబ సభ్యులకు 25,000/ రూపాయలు సహాయం అందజేశారు. బీసీ హక్కుల కోసం పోరాడుతూ అమరుడైన సాయి ఈశ్వరా చారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పార్టీ తరఫున న్యాయపోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం కోసం, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఒక యువ ఉద్యమకారుడు ప్రాణత్యాగం చేయడం ఎంతో బాధాకరమని, అలాంటి త్యాగాలు ప్రభుత్వాన్ని కదిలించేలా ప్రజా ఉద్యమాలు మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన జనసేన నాయకులు దుర్గా ప్రసాద్ , వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, వీర గడ్డం తదితరులు నివాళులు అర్పించారు.



తెలుగు-వెలుగు
ఆదివారం డిసెంబర్ 7 2025

# సాంకేతిక విద్యార్థులకు నైపుణ్యత ఎంతో అవసరం...

## ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ విద్యలో ఐకాన్.. ఆచార్య జి. యస్. యన్. రాజు....

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి విశాఖపట్నం, డిసెంబర్ 6,**
బిటెక్ చదివే విద్యార్థులకు తాము చదువుతున్న సాంకేతిక విద్య పట్ల ప్రత్యేకమైన స్కిల్స్ కలిగి ఉండాలని ఆచార్య జిఎస్ఎన్ రాజు అన్నారు.. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ విభాగం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్లు, స్కాలర్లు విద్యార్థులు సిబ్బంది ఆచార్య జిఎస్ఎన్ రాజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సమయస్ఫూర్తి ఎంతో అవసరం అన్నారు. ముఖ్యంగా సాకేతిక విద్యార్థులు ముందు చూపుతో, అంకితభావంతో సాఫ్ట్ స్కిల్ కలిగి ఉండాలి అన్నారు. అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ నిత్యజీవితంలో సమయస్ఫూర్తితో ఎదుర్కొన్న అనేక విమర్శలను ఎలా ఎదుర్కొన్నారు తెలియజేశారు. ఇలా నిత్య జీవితంలో జరిగిన అనేక వాస్తవిక కథనాలను విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించేలా వివరించారు. పొగడ్తలు ఎప్పుడూ చాలా మధురంగా ఉంటాయని, అతి మధురం చాలా ప్రమాదకరమని




గమనంలో ఉంచుకోవాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం బంగారు తో సమానం అని ప్లాటినం స్థాయికి ఎదగాలని కోరారు.. కష్టపడే తత్వం ఇంజనీరింగ్ విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని, లిజనింగ్ స్కిల్ తో పాటు, కమ్యూనికేషన్ స్కిల్ కూడా ఎంతో కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ విద్యార్థి రంగంలో ఆచార్య జీఎస్ఎం రాజు ప్రత్యేక ఐకాన్ లాంటి బ్రాండ్ అంబాసిడర్ అని, కులపతిగానే కాకుండా విద్యార్థులకు



అన్ని విధాల దళపతిగా సహాయ సహకారాలు అందిస్తారని, చదువుల రారాజు జీఎస్ఎం రాజు విజ్ఞాన గని అని , విద్యారంగం తో పాటు క్రీడా వ్యాయామ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు కలిగినటువంటి అరుదైన వ్యక్తిగా అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ విభాగంలో విద్యార్థిగా జేఎస్ఎన్ రాజు సాంకేతిక విద్యా ప్రయాణం దశలవారీగా ఆచార్యులుగా సహాయ ప్రిన్సిపాల్ , డీన్, ప్రిన్సిపాల్, తదుపరి ఉపకులపతిగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సేవలు అజరామమన్నారు. నేడు కులపతిగా సాంకేతిక విద్య పట్ల ఆయన అందిస్తున్న సేవలు, ఎంత ఎత్తు ఎదిగిన

# దళిత బహుజన వర్గాల అభివృద్ధి ప్రదాత అంబేద్కర్: మనోజ్ రెడ్డి



**తెలుగు వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం):**
దళిత బహుజన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయులు,భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు బిఆర్.అంబేద్కర్

– మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 6: భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ మాత్రమే అని శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి



పిన్న రాజేశ్వర్,ఇతర అధికారులతో కలిసి హాజరైనారు.దాంతో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని,మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు.సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని,న్యాయవాది,అధ్యాపకుడు,ఆర్థికవేత్తగా ఎన్నో పదవులలో ఆయన దేశానికి సేవలు అందించారని తెలిపారు.దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించుకోవడం జరిగిందని,దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఆ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# డా,,బి.ఆర్.అంబెడ్కర్ గారి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ళ.విమలా శ్రీనివాస్ రెడ్డి





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 06:**
డా,,బి.ఆర్.అంబెడ్కర్ గారి వర్ధంతి సందర్భంగా శనివారం హుగ్గేల్లీ గ్రామంలో డా,,బి.ఆర్.అంబెడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ళ.విమలా శ్రీనివాస్ రెడ్డి ఈకార్యక్రమంలో వారితో పాటు హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు కొనింటి.మానయ్య,బూతపిల్లి.నర్సింహులు,జంబుల.రాములు,బాల్ రాజు,జగదీశ్వర్ రెడ్డి,సి.హెచ్.రాజశేఖర్,వెంకట్ రెడ్డి,నరేష్,మునేందర్ రెడ్డి,కొనింటి.సతీష్ కుమార్,ప్రేమ్ దాస్,నర్సింహులు,కొనింటి.రాజు,నిఖిల్,పాండురంగా రెడ్డి,బబ్లూ,ఎరుకలి.జగన్నాథం,బక్కప్ప,మ్యాతరి.మనోజ్ కుమార్,పోతురాజు.రాములు,మ్యాతరి.నర్సింహులు,అంజప్ప,యాదగిరి రెడ్డి,మ్యాతరి.సురేష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సామాజిక, సమానత్వం, ప్రజాస్వామిక విలువలు దేశానికి శాశ్వత ప్రేరణ...

– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చూపించిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామిక విలువలు దేశానికి శాశ్వత ప్రేరణగా నిలుస్తున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి 'వై' జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అంబేడ్కర్ విగ్రహానికి పూవుల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్



అంబేడ్కర్ చూపించిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామిక విలువలు దేశానికి శాశ్వత ప్రేరణగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు అందించే రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్‌కు దేశం ఎల్లప్పుడూ ఋణపడి ఉంటుందన్నారు. అంబేడ్కర్ సిద్ధాంతాలు, విలువలు యువతకు మార్గదర్శకాలని, సామాజిక సమానత్వం సాధనలో ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ,మల్లేష్,నర్సింగ్ ,కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి ,దుర్గాప్రసాద్ ,ప్రశాంత్ ,చంద్రప్రక్కాష్ రెడ్డి,రూప తదితరులు పాల్గున్నారు.

# నేడు 184వ నగర సంకీర్తన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 6:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6–15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 184 వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్




బాధ్యులు గోకులేష్ ప్రభుజీ ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మీ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగ రచయితకు ఘన నివాళి........

– ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య.

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 6 :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతు అంబేద్కర్ వివిధ దేశాలను పర్యటించి అన్ని రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన గొప్ప మహనీయు డు మేధావని, అదేవిధంగా ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగంలో సముచిత ప్రాధాన్యతను కల్పించిన గొప్ప నాయకుడని,అణగారిన వర్గాల కోసం ఆయన విశేషంగా కృషి చేసినారని గొప్ప దార్శనికుడు అని, ఎంతమంది




నాయకులు వచ్చిన ప్రధానులు అయినా ఆ రాజ్యాంగాన్ని అనుసరించి, దానికి లోబడే పరిపాలన సాగించాలని, అదేవిధంగా ప్రస్తుతం మన దేశాన్ని యేలుతున్న పాలకులు ఆ రాజ్యాంగానికి తూట్లు పొడవ టానికి ప్రయత్నం చేయుచున్నారని,అందువలన ప్రతి ఒక్కరూ ప్రస్తుతమున్న దేశ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కపౌరుడిపై ఉన్నదని ఆరాజ్యాంగమే లేకపోతే మన హక్కులకు భంగం వాటిల్లుతుందని, మనుగడకే ప్రమాదమని,ప్రస్తుత ఆ రాజ్యాంగాన్ని కాపాడటం మనందరి బాధ్యత అందువలన ప్రతి ఒక్కరు రాజ్యాంగ పరిరక్షణను కాపాడుకోవాల్సినదిగా,ఆయన కోరినారు.
ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి %దీ=ూ% పార్టీ పట్టణ అధ్యక్షుడు, నూనెటి సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ , పట్టణ జనరల్ సెక్రెటరీ విజయకుమార్ , బెల్లంపల్లి పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ లో బాబ్జి ఆధ్వర్యంలో బోయిన్ పల్లిలో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఉన్న ఆయన విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్నా, గౌస్ ,అక్రమ్ ,అస్లాం పాషా, రజిత ,సంధ్య ,కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.





# వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ ఘనంగా హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు

**(తెలుగు వెలుగు: డిసెంబర్ 6)**
వికారాబాద్ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో 63వ హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డుల సేవలు ఎంతో విలువైనవని, వారు జిల్లా పోలీసు యంత్రాంగంలో కీలకమైన భాగమని కొనియాడారు. అంతకు ముందు కార్యక్రమానికి వచ్చిన జిల్లా ఎస్పీ కి పరేడ్ కమాండర్, ఆర్ఐ అంజత్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన పరడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, హెూంగార్డ్స్ పరేడ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి



అభినందించారు.
ఋ–
తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ 63వ రైజింగ్ డే వేడుకల సందర్భంగా..
వికారాబాద్ జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా చేతుల మీదుగా, తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా క్రమశిక్షణతో విధులు నిర్వహించినందుకు అభినందన ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# ప్రజలకు భద్రత, మనోధైర్యం కల్పించడమేమా లక్ష్యం

**– ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 06:**
బ్లాక్ డే సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. శనివారం గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి నేతృత్వంలో పట్టణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పారిశ్రామిక నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. పట్టణంలోని గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లక్ష్మి నగర్ వ్యాపార సముదయాలలో, రమేష్ నగర్, అడ్డగుంట పల్లి తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది. అనుమానం వచ్చిన వస్తువులను బ్యాగ్ లను జాగిలాలతో సోదాలు చేశారు. తనిఖీలలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.





# సేవాస్ఫూర్తిని అలవర్చుకోవాలే...

**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 6**
ప్రతి ఒక్కరు సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో ముందుకు వెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని పోచమ్మవాడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్తయ్య తన కుమారునీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులకు టవల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల స్మార్థకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, పిల్లి సత్తయ్యను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పేదవారికి సేవ చేయడంలో ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తన పిల్లల జ్ఞాపకార్థంగా పిల్లి సత్తయ్య ఇలాంటి సామాజిక కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,హమాలీ సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలే...

**– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 6**
రాజ్యాంగం అందించిన బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అణగారిన వర్గాల కోసం గొప్పగా ఆలోచన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు, ఓటు హక్కు ఇచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అంబేద్కర్ అందరివాడిగా అర్థం చేసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 6**
కరీంనగర్ రేకుర్తి 18 వ డివిజన్ 40వ బూత్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. భారత ప్రధాని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగానికిలోబడి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రపంచం గౌరవించే మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 39 బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, 38 బూత్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, 43 బూత్ అధ్యక్షులు గోదారి నరేష్, తిరుమల్ రెడ్డి ,పరుశురాములు సంజీవరెడ్డి, జాడి స్టాలిన్, అస్తపురం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



# భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ.

**– రాష్ట్ర యోగా పతక విజేతలకు మంత్రుల అభినందన.**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 6**
భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరినారు. ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను



విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారతదేశము యొక్క కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని , వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య ,ఆనంద కిషోర్, ప్రవీణ్ , వీణ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులగెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

**– వెల్దుర్తి మండలబిజెపి పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షులు**
**– ఆశమ్మ గారి వెంకటేష్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 6**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బిజెపి పార్టీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు ఆశమ్మ గారి వెంకటేష్ సర్పంచ్, వార్డు మెంబర్ల గెలుపు కోసం తను కృషి చేస్తానని తెలియజేశారు ఆయన తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ ప్రతినిధితో చరవని ద్వారా మాట్లాడుతూ మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసిమెలిసి ఉంటూ బిజెపి పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు కేంద్రంలో బిజెపి పార్టీ పరిపాలన మూడవ సారి జరుగుతుంది అంటే భారతదేశంలో బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులేనని ముఖ్యంగా ప్రధాన రహదారులకు ప్రాధాన్యత ఇస్తూ రవాణా సౌకర్యాలు మరింత అభివృద్ధి చెందే విధంగా సమా సూచిత ఆలోచనతో మన భారత దేశ ప్రధాన మంత్రి నరేద్ర మోదీ గారు కృషి చేస్తున్నారని గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుదని ఆయన అన్నారు బిజెపి అధిష్టానం మేరకు అందరూ కార్యకర్తలు నాయకులు గ్రామంలో వాడ



వాడనా వీధి వీధినా తిరుగుతూ బిజెపి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చాటాలని సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఎక్కడ ఉన్న మీ మీ గ్రామాలకు చేరుకొని కలిమి లేకుండా కృషి చేయాలని నేడు దేశంలో ఏ రంగంలో అభివృద్ధి చెందిందో అనేది అవగాహన ఓటర్లకు తెలియజేయాలని బిజెపి కార్యకర్తలు నాయకులు ఎటువంటి స్వార్ధపరితమైన రాజకీయం చేయకుండా మనస్ఫూర్తితో బిజెపి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ప్రతి ఒక కార్యకర్తకు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు ఎన్నికలలో నిలబడినటువంటి అభ్యర్థులకు సహకరించి గెలుపు కోసం అందరం పటుపడాలని పత్రిక ముఖంగా బిజెపి నాయకులకు కార్యకర్తలకు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు ప్రతిపక్ష నాయకులు ప్రధానమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓరువలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని ప్రస్తుతం మార్పు అనే విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబించే విధంగానే ఆయన పరిపాలన సాగుతుందని స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ అంటే ఏమిటో అని సత్తా చూపుతామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఓటర్లు గ్రామాలలో ఏ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఉండాలి అని ఆలోచించి మీ గ్రామ అభివృద్ధి కోసం సరైన సర్పంచ్ అభ్యర్థి నాయకులను ఎన్నుకొని ఈ గ్రామ లను అభివృద్ధి పథంలో ప్రయాణించే విధంగా ఓటరు లు తీర్పు చెప్పే తరుణం ఆసన్నమైందని ఆయన తెలియజేశారు ?

# అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంటలో ఘన నివాళులు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 6:**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట అంబేద్కర్ చౌక్‌లో ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ వకీల్ మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.
కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎరం సతీష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అరుకల వీరేషలింగం, కాంగ్రెస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, అంబేద్కర్ సంఘ నాయకులు పాత సత్యం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్య తదితరులు హాజరయ్యారు.
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూడిగే శ్రీకాంత్, నాయకులు ప్రభు దాస్, చెంద్రగిరి శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జెపాన్, చందపాషా, నరిగే సుమన్, పాతకాల ప్రవీణ్, అశోక్, దొడ్డె నవీన్, ఉడుగుల




మల్లయ్య, ఏభూషి రాజయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.
**మహమ్మద్ ఆయాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ**
"భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత, వర్ణ, వర్గాలకు అతీతంగా సమాన హక్కులను కల్పించింది. ఈ దారిని చూపింది డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చూపిన మహోన్నతమైన దృష్టి," అని పేర్కొన్నారు.

**మోలుగూరి సదయ్య మాట్లాడుతూ**



"అంబేద్కర్ సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారు. ప్రత్యేకంగా లింగభేదం లేకుండా ఓటు హక్కు ద్వారా ప్రతి ఒక్కరికి బలమైన ఆయుధాన్ని ఇచ్చారు. బోధించు.. సమీకరించి.. పోరాడు.. అనే ఆయన సూక్తి సమాజ చైతన్యానికి మార్గదర్శకం," అని అన్నారు.
అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని మర్యాదపూర్వకంగా ఘన నివాళులర్పించారు.

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న వివిధ సంఘాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 6**
గత నెల నవంబర్ 13రోజున పెద్దపల్లి జిల్లా మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన బోరె సంపత్ గంగపుత్ర వయసు 33 ముంబైకి వస్తున్న సమయం లో ముంబై చివరు ప్రాంతం కళ్యాణ్ రైల్వే జంక్షన్ లో బోరే సంపత్ ను రైలు డికొనడం జరిగింది డీ కొట్టిన సమయం లోనే సంపత్ ప్రాణాలు విడిచారు మృతుడు సంపత్ కు భార్య ముగ్గురు చిన్న పిల్లలు వున్నారు చిన్న వయసులోనే సంపత్ చనిపోవడం తో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది ఇ విషయం తెలుసుకున్న ముంబై లో నివసించే గంగపుత్రులు మరియు తన సొంత గ్రామం బెస్తపల్లి వాసులు. మరియు ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ లోని వివిధ గంగపుత్ర సంఘాల ద్వారా 73,080/- విరాళాలు సేకరించడం జరిగింది. మరియు ముంబైలో సంపత్ నివాసం వున్న ఘట్కోపర్ తూర్పు ప్రాంతం కమరాజ్ నగర్ కు చెందిన



తెలుగువారు తెలుగు యూత్ సేవా సంఘ్ ముంబై తోకల మల్లేష్ గారిఆధ్వర్యంలో 30.000 /.మరియు అదే ప్రాంతానికి చెందిన మరో సంఘం తెలుగు యూత్ సేవా సంఘం ముంబై దాసరి రాజుగారి ఆధ్వర్యంలో 30,450/- సహాయం చేయడం జరిగింది ఇ డబ్బులలో కొంత భాగం వారి కుటుంభ అవసరాల కోసం ఇవ్వనుండగా మరి కొన్ని డబ్బులు వారి కూతురు చిన్నారి భవిష్యత్ కోసం బ్యాంకు లో ఫిక్సడ్ డిపాజిట్ చేయడం జరుగుతుందనీ ఆర్థిక సహాయనీకి ముందుకు వచ్చిన ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం మరియు తెలుగు యూత్ సేవా సంఘం ముంబై ముంబై తెలుగు యూత్ సేవా సంఘ్ పెద్దలు తెలియజేయడం జరిగింది ఒక నిరుపేద కుటుంబాన్నీ ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి సంఘాల సభ్యులుకు ధన్యవాదలు తెలియజేయడం జరిగింది

# పాత బాపు సెట్ చూపు సజీవం..!

- అనారోగ్యంతో మృతి చెందిన బాపు సెట్
- 50 ఏళ్లుగా కిరాణం వ్యాపారం
- నేత్రదానం చేసిన కుటుంబం
- సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్
- అభినందించిన సదాశయ ఫౌండేషన్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 06:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన సీనియర్ కిరాణా వ్యాపారి పాత బాపు సెట్(82) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు మానవతా విలువలను చాటుతూ ఆయన నేత్రాలను దానం చేయడంతో, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. సుమారు 50 ఏళ్లుగా గోదావరిఖనిలో కిరాణా వ్యాపారం చేస్తూ స్థానికులతో ఆప్యాయ బంధం నెలకొల్పుకున్న బాపు సెట్ మరణంతో పరిసరాలన్నీ విషాదవాతావరణంలో మునిగాయి. సమాచారం అందుకున్న ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్, స్థానిక జీజీహెచ్ ఆస్పత్రిలో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. నేత్రదానానికి ముందుకొచ్చిన పెద్ద కోడలు హారిక, కొడుకులు-కోడళ్ళు ప్రకాశ్-సంతోషీ, నగేష్-విజయ, కూతుళ్లు అల్లుళ్లు సరళ-సుదర్శన్, రజిని-విష్ణుతో పాటు మనుమలు, మనుమరాళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, కే ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, 8వ కాలనీ అధ్యక్షులు అనంతరాములు, రామన్న, చంద్రశేఖర్ తోపాటు స్థానిక వ్యాపారస్తులు అభినందించారు. బాపు సెట్ అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమరయ్య, బింగి మహేష్, పులి రాంబాబు, తోట రాజు వస్తాది కృష్ణ, అబ్దుల్ రజాక్, ముంజ ఉమేందర్, ముప్పిడి శ్రీధర్, నాగుల రాము, వలి, కోయల్ కార్ మస్తాన్, కొండా శేఖర్, బాబున్, అంబటి చందు, మర్రిపల్లి రాజు, అమీల, తదితరులు ఉన్నారు.

# కొప్పులపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా - జీడిపల్లి శోభ నరసింహారెడ్డి

- సర్పంచ్ ఎన్నికలలో గెలిపిస్తే కొప్పులపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తాను



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 6**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కొప్పుల పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ నుండి తాను బరిలో ఉన్నామని జీడిపల్లి శోభ నరసింహ రెడ్డి తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ కు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక తెలంగాణ కావాలని తన ప్రాణాన్ని త్యాగఫలంగా పెట్టి తెలంగాణ వచ్చేంతవరకు తాను పట్టు విడవని విక్రమార్కుడిగా పని చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆయన కొనియాడారు పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను సరైన సమయాలలో నెరవేర్చిన ఉద్దండుడని చెప్పుకోవచ్చు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో తెలంగాణ ప్రభుత్వ పరిపాలన రెండు సంవత్సరాలు గడిచిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఎలా ఉందో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు మాసాయిపేట మండలం కొప్పుల పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వారు బిఆర్ఎస్ పార్టీ అధిష్టాన మేరకు తాను నిలబడుతున్నానని కొప్పుల పల్లి గ్రామ ప్రజలు వారికి ఓటు వేసి గెలిపించుకోవాలని గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ అనే వారు లేకపోవడంతో కూడా గ్రామాలు ఎంతో అభివృద్ధిలో కుంటుపడ్డాయని వారు తెలియజేశారు ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన కాలం తరం సర్పంచ్ ఎన్నికలను నిర్వహించినటువంటి సందర్భంలో వారు కొప్పులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ తరపు నుండి వారు నిలబడుతున్నామని కొప్పుల పల్లి గ్రామం అభివృద్ధి చెందాలని అని కొప్పులపల్లి గ్రామ ఓటర్లు వారికి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడానికి తాను ముందు వరుసలోనే ఉంటానని వారు తెలియజేశారు

# ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్ బీమా మహేష్ బాబు, ఒద్యారం వేణు,పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

# జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీన అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ పరీక్ష




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 6**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అమాట్-2025 గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రామానుజన్ స్మృతిలో ఈనెల 14వ తేదీన తెలంగాణలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 3 నుండి 10 తరగతి సీబీఎస్ఈ - స్టేట్ - ఐసిఎస్ఇ విద్యార్థులకు చాలా గొప్పగా , స్ఫూర్తిదాయకంగా "అమాట్" పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

14వ తేదీన ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహిస్తామని, ఈ పరీక్ష 100 మార్కులకని, ప్రతి సరియైన జవాబుకు 4 మార్కులని , తప్పు జవాబుకు -1 మార్కు ఉంటుందని చెప్పారు.

ప్రతి తరగతిలో మొదటి 20 స్థానాలలో ఉన్న విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.

మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ? 5000, 3000 , 2000 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.

విజేతలందరికీ ఈనెల 22వ తేదీన చాలా గొప్పగా నిర్వహింపబడే రామానుజన్ జయంతోత్సవాలలో , జాతీయ గణిత దినోత్సవాల్లో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతిభ గల వారందరూ సద్వినియోగం చేసుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఆసక్తి గలవారు ఈనెల 12లోగా పేరు నమోదు చేసుకోవచ్చని తెలుపుతూ మరిన్ని వివరాలకు 92469 34441,92469 34456, 9398230614 నందు సంప్రదించగలరని చెప్పారు.

ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది , గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వేములవాడలో బాంబు డిస్పోజల్స్ స్క్వాడ్ తనిఖీలు

- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల ప్రత్యేక చర్యలు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో షాపింగ్ మాల్స్, బస్టాండ్లు,వేములవాడ దేవస్థానం, అగ్రహారం దేవస్థానం, మసీదులు తదితర ప్రదేశాల్లో పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి అనుమానాస్పద వస్తువులు , వాహనాలు, ప్యాకేజీలు, సంచులు, భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై శనివారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్-100కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీస్ శాఖ 24 గంటలూ ప్రజల రక్షణలో కట్టుబడి ఉంటుందని తెలిపారు.




# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు ప్రవీణ్, సృజన, జ్యోతిర్మయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొత్త నందు

- వార్డుసభ్యునిగా గెలిపిస్తే ఎంతో అభివృద్ధి చేస్తాను



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 6**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ 14వ వార్డు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించడం జరిగిందని 14 వ వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తాను సొంత ఖర్చులతో కూడా అభివృద్ధి చేయడానికి వెనకరంజ వేయనని కొత్త నందు తెలిపారు ఆయన తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తోచరవాణి ద్వారా మాట్లాడుతూ తాను ఇప్పటివరకు రాజకీయంలో చేరలేనని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తరఫునుండి వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లోని 14వ వాడు నుండి తాను నిలబడుతున్నానని తన వంతు సహాయ నిమిత్తం వార్డులో ఉన్నటువంటి సమస్యలను తీర్చగలనని కొత్త నందు తెలిపారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను కూడా ప్రవేశపెట్టే ప్రయత్నంలోనే ఉంటుందని భావిస్తూ అందుకే కాంగ్రెస్ పార్టీ తరఫునుండి 14వ వార్డును అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే తాను ఎన్నికలలో పాల్గొన్నారు అని 14వ వార్డు ఓటర్లు నాపై ప్రేమ ఆప్యాయతలతో నాకు ఓటు వేసి గెలిపిస్తే మీ 14వ వార్డులో ఉన్నటువంటి సమస్యలను తీర్చడానికి వెనుకంజ బీ అని ఆయన తెలియజేశారు

# తెలంగాణ అండర్ 19 చెస్ జట్టుకు కోచ్ గా అనూప్ కుమార్.




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 6**
బెంగళూరులో ఈనెల 5 నుంచి 7 వరకు జరుగనున్న 69వ కళాశాలల అండర్ 19 జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు కరీంనగర్ లోని జీనియస్ అకాడమీ డైరెక్టర్, కోచ్ కంకటి అనూప్ కుమార్ వ్యవహరిస్తున్నారు. గతంలో పలుమార్లు తెలంగాణ చెస్ జట్టుకు కోచ్ గా వ్యవహరించిన అనూప్ అండర్ 19 జట్టు కు కూడా కోచ్ గా వ్యవహరించడం విశేషం. ఈ సందర్భంగా అనూప్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా పాఠశాలల కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్ తోపాటు పలువురు క్రీడా సంఘం బాధ్యులు అభినందించారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం డిసెంబర్ 7 2025

## యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**– వేములవాడ పట్టణంలో భీమన్న ఫార్మసీని ప్రారంభించిన ప్రభుత్వ విప్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ లో నూతనంగా ఏర్పటుచేసిన భీమన్న మెడికల్ ఫార్మసీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పోటీ పడుతూ, స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి కాంగ్రె పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జన్మదిన వేడుక సంబరం






**తెలుగు వెలుగు, అందోలు**
మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదినం సందర్భంగా శనివారం జోగిపేట పట్టణంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ జన్మదిన కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి. నాగభూషణం, మాజీ ఎంపిపి రామ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం మాట్లాడుతూ..అయనకు భగవంతుడు అయూరారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రజల శ్రేయస్సు కొరకు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆయన మరిన్నీ ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర రావు, సార శ్రీధర్, బిర్ల శంకర్, పత్తి వీరేశం, ఆకుల శంకర్, పుర్ర సంతోష్, మోగులయ్య, దాసరి దుర్గేశ్, ఉస నాగరాజు, శంకర్ రావు, సటికే రాజు, దిలిఫ్ జైన్, యం.డి. గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, పోచయ్య, పరిపూర్ణం, కొడేకల్ నర్సింలు,శివ, జగదీష్ , నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం...

**– కార్మికుల పక్షాన టీబీజీకేఎస్ కార్యాచరణ చేపట్టాలి**
**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 6**
పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గోదావరిఖని జీఎం ఆఫీస్ ఎదుట టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణిలో మెడికల్ బోర్డును పునరుద్దరించాలని చేపట్టిన నిరాహార దీక్ష ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ల దీక్ష విరమింపజేసి ఆయన మాట్లాడుతూ ఈనాడు సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులను అనేక విధాలుగా ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. న్యాయబద్దంగా రిటైర్డ్‌మెంట్ కావాల్సిన వాళ్లను సైతం ఫిట్ చేసి పంపిస్తున్నారని ఆయన వాపోయారు. ఈనాడు పడుతున్న ఇబ్బందులను అధిగమిస్తేనే రాబోయే రోజుల్లో విజయం సాధిస్తామని అన్నారు. కార్మికులు సీపీఐ సీపీఎంలను నమ్మే పరిస్థితిలో లేరని, ఐఎన్‌టీయూసీ ఔట్ అయిపోయిందని, ఇక టీబీజీకేఎస్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలకు సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈశ్వరచారి కి ఘనంగా నివాళులు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 6**



బీసీ రిజర్వేషన్లను 42 శాతం వెంటనే అమలు చేయాలని ప్రాణత్యాగం చేసిన ఈశ్వరచారికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శనివారం పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార దుకాణాలను బంద్ పాటించారు. సాయంత్రం స్వర్ణకార సంఘ భవనం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఈశ్వరచారి కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈశ్వరచారి ప్రాణత్యాగం ఊరికే పోరాదని ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదంపురం విజయకుమార్, స్వర్ణకార సంఘం నాయకులు వంగల తిరుమలేష్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, కొమురోజు వేణు, బీసీ సంఘం నాయకులు పెండ్యాల రాంకుమార్, ప్రవీణ్, కొండపాక సత్య ప్రకాష్, రావుల చంద్రయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, లక్ష్మణ్, బండారి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## హెూం గార్డుల పాత్ర శాంతి భద్రతలు, ప్రజా భద్రతలలో ముఖ్యం

**– హెూంగార్డ్‌ల పనితీరు మరింత ప్రశంసనీయం**
**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 06:**
హెూంగార్డుల పనితీరు బాగుందని, విధి నిర్వహణలో హెూంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శనివారం 63వ హెూంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ లో హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్ కి కమాండర్ గా హెూంగార్డ్ ఆర్ ఐ పెద్దన్న వ్యవహరించారు. పరేడ్ కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించి తరువాత సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ హెూంగార్డుల సేవలు ప్రశంసనీయం, పనితీరు ప్రశంసనీయమని శాంతిభద్రత లు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హెూమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు.జిల్లా హెూమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ అధికారులతో కలిసి సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ పరేడ్ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు హెూంగార్డ్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా మాసాయిపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా వీరన్న గారి కృష్ణారెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 6**
మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరన్న గారి కృష్ణారెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ఆయన శనివారం నాడు తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ ద్వారా మాట్లాడుతూ తనను మాసాయిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఉద్యోగాలు వస్తాయి అనే ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఉద్యమాలను మన మాసాయిపేట నుండి ఉద్యమాన్ని మొదలు పెట్టారని అలాంటి మసాయిపేటను అన్ని మండలాలుగా ఏర్పాటు చేసినటువంటి సందర్భంలో మాసాయిపేట మండలాన్ని ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలు పరిపాలించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎట్టకేలకు మాసాయిపేట మండలం కేవలం రెవెన్యూ మండలంగా ప్రకటించిన అధికారులు నాయకులు తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొన్ని బడిదుడుకుల సమస్యల వలన రెండు సంవత్సరాలు స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించలేక పోవడంతో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంతో తాను కాంగ్రెస్ పార్టీ తరఫునుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడడం జరుగుతుందని తనను ఈ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మాసాయిపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే దశలోనే ఉంటానని మాసాయిపేటమండలం ఏర్పాటు తో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు లేవని అలాంటి కార్యాలయాలకు తాను కృషి చేసి కార్యాలను నిర్మించడం కోసం తాను ప్రయత్నం చేయడం జరుగుతుంది ప్రాథమిక కాకుండా కచ్చితంగా ప్రభుత్వ కార్యాల గురించి తాను వారికి సంబంధించిన నాయకులతోటి మాట్లాడి కార్యాలయాల నిర్మాణం కోసం తాను ఎంతో కృషి చేస్తానని ఈ యొక్క అవకాశాన్ని మాసాయిపేట ఓటర్లు తనకు కల్పిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలోనే తన కర్తవ్యం గా భావించి తాను ఎల్లవేళలా మాసాయిపేట గ్రామ ప్రజల సుఖ సౌకర్యం కోసమే తాను ఉంటానని తెలియజేశారు

## సాయి ఈశ్వర్ చారికి బీసీ జేఏసీ నాయకుల ఘన నివాళులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6**
తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూ ఆత్మహుతి చేసుకున్న సాయి ఈశ్వర్ చారికి బీసీ జేఏసీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావొచ్చన్న ఆందోళనతో ప్రాణత్యాగం చేసిన ఈశ్వర్ చారి త్యాగాన్ని స్మరిస్తూ బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
బీసీ జేఏసీ నాయకుడు శ్రీధర్ రాజ్ మాట్లాడుతూ, “ఇది ముమ్మాటికి ప్రభుత్వం హత్యే” అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. సాయి ఈశ్వర్ చారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, ఆయన భార్యకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.
నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్న హామీతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఆ హామీ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బీసీ సమాజాన్ని తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని పేర్కొన్నారు.
ఆది మల్లేశం పటేల్ మాట్లాడుతూ, సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన మాట నిలబెట్టకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని చెప్పారు. 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.
బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కోల్పోతుందని హెచ్చరించారు.
నర్సింగోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొని, 42% బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చేలా పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో బీసీ సంఘాలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లం లింగమూర్తి, కేసిపెద్ది శ్రీధర్ రాజు, ఆది మల్లేశం పటేల్, నాగుల కనకయ్య గౌడ్, నర్సింగోజు శ్రీనివాస చారి, నారోజు రాకేష్ చారి, దొగ్గలి శ్రీధర్, నల్లగొని శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, దేవరకొండ సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

**– ఆయన ఆశయాలను కడదాక కొనసాగిద్దాం.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట : డిసెంబర్ 6**
భారతరత్న, ప్రజాస్వామ్య వాది, న్యాయవేత్త, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడానికి కృషిచేసిన మహానీయుడు అంబేద్కర్ అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులమతాలకు అతీతంగా రాజ్యాంగం రచించారని, రాజ్యాంగం ప్రజలందరి సొత్తని, ఆయన ప్రజలందరి నాయకుడని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. స్వరాష్ట్రంలో స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటున్నామంటే రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్ల అన్ని కులాల వారు ఎన్నో పదవులు అధిరోహించారని, ఆయన రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు రిజర్వేషన్లలో ఎన్నో పదవులు అధిరోహించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించి ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఆయన ఆశయాలను కడదాకా కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, సినియర్ అసిస్టెంట్లు భాస్కర్ ,వాణి , శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ ,సదానందం లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం
- వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కుల సంఘం ఎన్నిక
- వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా అచ్చ వినోద్ కుమార్, చింతం యాదగిరి
- వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్
- హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిని నరేందర్, అంకతి సాంబయ్య
- ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్



**తెలుగు వెలుగు-హన్మకొండ:** సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చుని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ అన్నారు.

### పెరిక కుల వరంగల్ జిల్లా కమిటి..

వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్చ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు.

### పెరిక కుల హనుమకొండ జిల్లా కమిటి...

హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బుయ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకు చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, గంప నాగరాజు, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అప్పని మాధవరావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్ బిజెపి నుండి సస్పెండ్.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 6**
కరీంనగర్ రూరల్ మండలం ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్ ను భారతీయ జనతా పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. కడారి శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కుంట తిరుపతి తెలిపారు. కడారి శ్రీనివాస్ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దుచేసి , తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిని కోరినట్లు తెలిపారు.

## కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి వినతి

–ఐటిఐ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించాలి
–ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు తిన్న తర్వాత తాగడానికి నీళ్లు లేక కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు వాష్రూమ్స్ లేక బయటకు వెళుతున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐటిఐ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు అద్దె రూములు తీసుకొని వాటి అద్దెలు కట్టలేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి కేటాయించాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.వి.ఎల్.ఎన్ రెడ్డి, మోయిజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్వరలో గులాబీ గుబాలించేనా..!



**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీకి నాటి నుంచి కంచుకోటగా ఉంటున్న అందోలు నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గ్ మండలం చిల్వర గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వికసిస్తుందా లేదా అని అందరిలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముక్కెర మహిపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఆయన తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతుందన్నారు. దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. తనకు ఓటు వేసి సర్పంచుగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధితోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఏబీవీపీ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు




**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్:డిసెంబర్ 6**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి దర్పణం, సామాజిక సమానత్వం కోసం జీవితమంతా పోరాడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,**
"అంటరానితనం, అసమానతల నిర్మూలన కోసం శ్రమించిన మహోన్నత యోధుడు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను సాధించడమే ప్రతి భారత యువకుడి బాధ్యత" అని గుర్తుచేశారు.
యువత అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగి, ఆయన కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
**కార్యక్రమంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పిస్తూ,**
"సాధిద్దాం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను %-% నిర్మిద్దాం నవభారతాన్ని","జోహార్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ఏబీవీపీ నగర కార్యదర్శి కొయ్యల అంజి, నగర సంయుక్త కార్యదర్శులు పెరుగు అభిలాష్, అభి, బన్నీ, శ్రీశాంత్, శివాజీ తో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## శనిగరం పంచాయితీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్ మండలం, శనిగరం %-% డిసెంబర్ 06:**
శనిగరం గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి రాజు, వార్డు సభ్యుల తరపున గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు భారీగా హాజరై ప్రచారాన్ని విజయవంతం చేశారు.





ప్రచార సభలో మాట్లాడిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గంలో ?200 కోట్లతో ఫోర్‌లైన్ రోడ్లు వేయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎప్పుడూ ఎండిపోయే శనిగరం వాగులో చెక్‌డ్యాంలు నిర్మించి నీటిని నిల్వ చేసేలా పనిచేశామని తెలిపారు. అలాగే 5 వేల మంది విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేశామని వివరించారు.
తనపై విమర్శలు చేసే వారిని ఉద్దేశించి "మనుషులా పశువులా.. కళ్లున్నాయా లేవా?" అంటూ మండిపడ్డారు. ప్రజల సమస్యలు, వారి వైద్యం, పిల్లల చదువు, అభివృద్ధి వంటి ప్రతి అంశంలో తాను ముందుండి పనిచేశానని చెప్పారు.
కొంతమంది మాయ చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని వ్యాఖ్యానిస్తూ, "ఇకమీదట మన వాళ్లను గెలిపిద్దాం.. హుజూరాబాద్ పాత గౌరవాన్ని తిరిగి తెచ్చుకుందాం" అని పిలుపునిచ్చారు.
ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్మాణం అవుతున్న సీసీ రోడ్లు, రైతు వేదికలు, స్మశానాలు, చెత్త షెడ్లు వంటి అనేక పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజలకు అందుతున్న 6 కేజీల బియ్యంలో 5 కేజీలు కేంద్రం పంపుతున్నాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ఉన్నందునే గ్రామాలకు అభివృద్ధి నిధులు అందుతున్నాయని చెప్పారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర విమర్శలు చేస్తూ, సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని, పెండింగ్ బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేయడానికి మహిళలు కూడా వెనుకంజ వేస్తున్నారని అన్నారు.
పెన్షన్లు, రేషన్ కార్డులు ఎవరూ నిలిపివేయలేరని, ప్రజల హక్కులకు ఎవరూ భంగం కలిగించలేరని ధైర్యం చెప్పారు. "ప్రతి పైసా ప్రజలదే.. ఎవడబ్బ జాగీరు కాదు" అని వ్యాఖ్యానించారు.
హుజూరాబాద్ ప్రజలతో తనకు 25 ఏళ్ల బంధం ఉందని, తాను కమలాపూర్ మట్టి బిడ్డనని పేర్కొన్నారు. కొత్తపల్లి రాజుపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, "రాజు పిలిస్తే పలికే బిడ్డనే.. నిండు మనసుతో ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు.

## ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 9న రెండవ విడత శిక్షణకు హాజరు కావాలి

–ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ /డి ఈ ఓ వెంకటేశ్వర్లు

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపధ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండవ విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 9వ తేదీన రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు మాన్‌పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. రెండవ విడత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల విధులు కేటాయించిన



ప్రిసైడింగ్ అధికారులందరూ తమకు కేటాయించిన మండలంలోని శిక్షణా కేంద్రాలకు 9వ తేదీన సూచించిన సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.
మండలాల వారీగా శిక్షణా కేంద్రాలు:
అందోల్ మండలం: జోగిపేట ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల.
చౌటకూర్ మండలం: స్థానిక రైతు వేదిక.
పుల్కల్ మండలం: పుల్కల్ రైతు వేదిక.
వట్పల్లి మండలం: వట్పల్లి ఆర్.ఎస్. గార్డెన్ ఫంక్షన్ హాల్.
మునిపల్లి మండలం: స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్. ఝరాసంఘం మండలం: ఝరాసంఘం రైతు వేదిక.
కోహిర్ మండలం: కోహిర్ భారత్ ఫంక్షన్ హాల్.
మొగుడంపల్లి మండలం: మొగుడంపల్లి రైతు వేదిక.
రాయికోడ్ మండలం: రాయికోడ్ రైతు వేదిక.
జహీరాబాద్ మండలం: జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల.
శిక్షణా తరగతులు 9వ తేదీ ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు బ్యాచులుగా నిర్వహించ బడతాయని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విధిగా తమ తమ శిక్షణా కేంద్రాలకు కేటాయించిన సమయానికి హాజరై శిక్షణ పూర్తి చేసుకోవాలని ప్రిసైడింగ్ అధికారులకు ఆయన స్పష్టం చేశారు.

## అందోల్ స్థానిక సమరు పోరులో.. 7 మంది ఏకగ్రీవం

–కాంగ్రెస్ సర్పంచ్ లు గా నలుగురు..
– బీఆర్ఎస్ సర్పంచ్ లు గా ముగ్గురు




**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలో రెండవ విడతలో నేటితో ముగిసిన సర్పంచ్ వార్డు మెంబెర్స్ నామినేషన్స్ విత్ డ్రా ప్రక్రియ శనివారంతో ముగిసింది. కాగా ఇందులో 4 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం కాగా 3 గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ప్రక్రియలో భాగంగా చౌటకూర్ సరాఫ్ పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ఏకగ్రీవం కాగా మూడు ముగ్గురు వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు. ఏడు వార్డులకు అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అందోల్ మండలం కొండారెడ్డి పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి కేతవత్ హెూంసింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుల్కల్ మండలం లక్ష్మీసాగర్ తండా బీఆర్ఎస్ అభ్యర్థి ఉప్పరి లక్ష్మన్ ఏకగ్రీవం కాగా ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. పుల్కల్ మండలం మిన్పూర్ తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామావత్ శంకర్ ఏకగ్రీవం, వార్డులకు ఎన్నిక అయ్యారు. పుల్కల్ మండలం రాయిపాడ్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాతరి రాజు ఏకగ్రీవం..మూడు వార్డులు ఏకగ్రీవం ఐదు వార్డులకు ఎన్నిక జరగనుంది.
వట్ పల్లి మండలం పల్వట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి న్యాలకంటే రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవం, అలాగే ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. రాయికోడ్ మండలం కుస్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజశేఖర్ గౌడ్ ఏకగ్రీవం..బరిలో వార్డు సభ్యులు ఉన్నారని వారికి ఎన్నికలు జరగనున్నాయని ఆయా గ్రామపంచాయతీలో ఎన్నికలు ముగిసే వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## సరాఫ్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం

**తెలుగు వెలుగు, అందోల్:**



అందోలు నియోజకవర్గం చౌటకూర్ మండలం సరాఫ్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నందికంటి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో నామినేషన్ దాఖలు చేసిన రామచంద్రారెడ్డికి పోటీగా నిలిచిన ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఏకగ్రీవం సుగణమైంది. మొత్తం 8 వార్డులకు గానూ 3, 5, 8 వార్డు పదవులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 5 వార్డులకు ఈ నెల 14న పోలింగ్ జరగనుందని ఈ పంచాయతీ ఎన్నికలకు కూడా కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# భారత్-రష్యా భేటీ: వ్యూహాత్మక సమతౌల్యానికి కొత్త అడుగు

ప్రపంచం వేగంగా మారుతున్న ఈ కాలంలో దేశాల మధ్య సంబంధాలు కేవలం స్నేహ సూచికలుగా కాకుండా, ఆ దేశాల భవిష్యత్ భద్రత, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పురోగతి, ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడి కొనసాగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశానికి విచ్చేయడం ఒక సాధారణ దౌత్య పర్యటనగా కాకుండా, అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక కీలక మైలురాయిగా మారింది. ఈ భేటీ ప్రపంచ శక్తిసమీకరణల మధ్య భారత్ తన స్థానం ఎలా నిలబెట్టుకుంటుందో స్పష్టంగా తెలియజేసిన సందర్భమైంది.

ఈ పర్యటనలో ఇంధన భద్రత, రక్షణ సహకారం, సాంకేతిక మార్పిడులు, పెట్టుబడులు, వాణిజ్యం, ఖనిజ వనరులు వంటి అనేక రంగాల్లో రెండు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ముఖ్యంగా రష్యా నుంచి భారత్‌కు ఇంధన సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందన్న హామీ దేశ ఆర్థిక రంగానికి ఒక స్థిరమైన ధైర్యాన్ని ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల్లో అస్థిరత, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాల నేపథ్యంలో ఈ నిర్ణయం భారతదేశానికి విశ్వాసాన్ని పెంచే అంశంగా మారింది. దేశంలో పరిశ్రమల నడక, వ్యవసాయోత్పత్తులు, రవాణా వ్యవస్థ, విద్యుత్ ఉత్పత్తి



చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త,సామాజిక విశ్లేషకులు
ఐ. బి. ఆర్. ఎఫ్ సభ్యులు

వంటి అనేక రంగాలు ఇంధనంపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల ఇంధన సరఫరాలో స్థిరత్వం ఉండటం అంటే దేశ ఆర్థిక ప్రవాహానికి ఒక నిర్బంధం లేకుండా మార్గం ఏర్పడినట్టే.

ఈ భేటీలో మరో ముఖ్య అంశం అణుశక్తి సహకారం. అణు విద్యుత్ కేంద్రాలకు సంబంధించి ఇంధన సరఫరా, సాంకేతిక సహకారం కొనసాగుతుందన్న అంశం భారతదేశ శక్తి స్వావలంబన లక్ష్యాలకు మరింత తోడ్పడనుంది. శక్తి అవసరాలు పెరుగుతున్న వేళ సంప్రదాయ ఇంధనాలతో పాటు శుభ్రమైన శక్తి వనరులపై దృష్టి సారించడం దేశానికి అత్యంత అవసరం. ఈ దిశగా రష్యాతో కొనసాగుతున్న సహకారం భారత్‌కు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే అవకాశాలున్నాయి.

వాణిజ్య రంగంలోనూ రెండు దేశాలు తమ మధ్య లావాదేవీల పరిమాణాన్ని మరింత పెంచుకోవాలన్న దిశగా చర్చలు జరిపాయి. విద్య, వైద్యం, ఔషధ తయారీ, వ్యవసాయ ఉత్పత్తులు, యంత్ర పరికరాలు వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై అవగాహనలు కుదిరాయి. దీని వల్ల భారత ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు తెరుచుకునే అవకాశం ఉంది. అలాగే రష్యా నుంచి వచ్చే సాంకేతిక పరిజ్ఞానం భారత పరిశ్రమల సామర్థ్యాన్ని మరింత విస్తరించే శక్తి కలిగినదిగా మారనుంది.

రక్షణ రంగంలో భారత్%-%రష్యా మధ్య ఉన్న దీర్ఘకాలిక సహకారం మరోసారి స్థిరపడింది. సాంకేతిక బదిలీలు, యంత్రసామగ్రి సంస్కరణలు, సంయుక్త ఉత్పత్తి వంటి అంశాలపై చర్చలు కొనసాగాయి. ఇది కేవలం ఆయుధాల కొనుగోలు వరకే పరిమితమయ్యే సంబంధంగా కాకుండా, వినియోగదశ నుంచి తయారీ దశ వరకూ కలిసి నడిచే దిశగా ముందుకు సాగుతుందన్న సంకేతాలను ఇచ్చింది. దీని ఫలితంగా దేశీయ రక్షణ పరిశ్రమకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది.

ఈ పర్యటన సందర్భంగా ప్రపంచ రాజకీయాలపై భారతదేశం అవలంబిస్తున్న సమతౌల్య దౌత్య విధానం మరోసారి స్పష్టంగా కనిపించింది. ఏ ఒక్క శక్తిక్షేత్రానికి పూర్తిగా లోబడకుండా, అన్ని దేశాలతో స్వతంత్రమైన సంబంధాలు కొనసాగించడమే భారత విదేశాంగ విధానంలోని ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది. ఈ విధానం ద్వారా భారత్ తన ఆర్థిక అవసరాలు, భద్రతా అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాలను సమర్థవంతంగా సాధించగలుగుతోందన్న విషయానికి ఈ భేటీ మరో ఉదాహరణగా నిలిచింది.

ప్రపంచంలో మారుతున్న యుద్ధ, శాంతి పరిస్థితుల మధ్య కూడా భారత్ తన నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకుంటూ, దేశ ప్రయోజనాలనే కేంద్రంగా పెట్టుకుని ముందుకెళ్తున్న విధానం అంతర్జాతీయంగా ఒక పరిపక్వ దౌత్య విధానంగా గుర్తింపు పొందుతోంది. పుతిన్ పర్యటన సందర్భంగా భారత్%-%రష్యాల మధ్య జరిగిన చర్చలు వ్యూహాత్మక స్థిరత్వం, ఆర్థిక సహకారం, భవిష్యత్ శక్తి అవసరాలకు దీర్ఘకాలిక దిశను నిర్దేశించినట్లుగా కనిపిస్తున్నాయి.

ఈ భేటీ ప్రభావం తక్షణంగా కనిపించే నిర్ణయాల వరకే పరిమితం కాకుండా, రాబోయే సంవత్సరాల్లో దేశ ఆర్థిక వ్యవస్థపై, పరిశ్రమల విస్తరణపై, ఉపాధి అవకాశాలపై కూడా ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ఇంధన సరఫరా స్థిరపడటం వల్ల ఉత్పత్తి వ్యయాలు నియంత్రణలో ఉంటాయి. వాణిజ్య సంబంధాలు పెరగడం వల్ల దిగుమతులు, ఎగుమతుల్లో కొత్త సమతౌల్యం ఏర్పడుతుంది. రక్షణ రంగంలో స్వదేశీ తయారీకి ఊతం లభించే విధంగా ఒప్పందాలు అమలులోకి వస్తే దీర్ఘకాలికంగా దేశానికి ప్రయోజనం కలగనుంది.

సారాంశంగా చూస్తే, ఈ పుతిన్ పర్యటన భారత్‌కు ఒక దౌత్య విజయంగా మాత్రమే కాకుండా, ఆర్థిక భద్రత, శక్తి భద్రత, వ్యూహాత్మక స్వతంత్రత అనే మూడు స్థంభాలపై నిలబడి సాగుతున్న దేశ ప్రయాణానికి మరో బలమైన ఆధారంలా మారింది. ప్రపంచ రాజకీయాలు ఎంత సంక్లిష్టంగా మారుతున్నా, భారత్ తన మార్గాన్ని తానే నిర్ణయించుకుంటూ ముందుకు సాగగలుగుతుందన్న విశ్వాసాన్ని ఈ భేటీ మరింత బలపరిచింది.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డమీది నిఖిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి..

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- మాదాపూర్ గ్రామఅభివృద్ధి గడ్డమీది నిఖిల్ తోనే సాధ్యం.. బిర్లా ఐలయ్య
- మాదాపూర్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన
- నిఖిల్ ని గెలిపించండి 100 ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తా..

**మాదాపురం (తుర్కపల్లి) ప్రతినిధి పడిసెంబర్ 6 తెలుగు వెలుగు**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాదాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డమీది నిఖిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డమీది నిఖిల్ గెలుపు కోసం గ్రామంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి




గడ్డమీది నిఖిల్ ని గెలిపిస్తే మాదాపూర్ గ్రామంలో దాదాపు 100 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాదాపురం గ్రామా%శీ% లో ప్రాథమిక వసతుల అభివృద్ధి, మహిళసంక్షేమం,పేదల కోసం అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, మహిళల సాధికారత, తెగల సంక్షేమం, శుద్ధి నీటి సమస్యలు, రోడ్డు సౌకర్యాలు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డమీది నిఖిల్ కు అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో గ్రామాలలో బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన చేపట్టారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపి ధ్యేయంగా. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో, గడ్డమీది పోశయ్య, గడ్డమీది వెంకటేష్ గడ్డమీద మురళి, కార్యకర్తలు సీనియర్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఇదీ పరిస్థితి



**హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

ఇండిగో విమానాలు రద్దవడంతో దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్ట్‌లలో దారుణ పరిస్థితులు వరుసగా నాలుగో రోజు ఇండిగో విమానాలు రద్దు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఇప్పటికే రద్దైన 69 ఇండిగో విమానాలు దీంతో ప్రయాణికులతో, సూట్‌కేసుల కుప్పలతో రైల్వే స్టేషన్‌లా దారుణంగా మారిన హైదరాబాద్, ముంబయి, ఢిల్లీ, చెన్నై సహా పలు ఎయిర్‌పోర్ట్‌లు...

## కోతుల సమస్య పరిష్కరించే సర్పంచ్ అభ్యర్థిని ఎన్నుకోండి.. ఎంవి రెడ్డి పద్మనాభ రెడ్డి..

- కోతుల సమస్యలను పరిష్కరించిన వారికి ఓటు వేయాలి . టిడిఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి..

**హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

తెలంగాణ గ్రామంలో పీడిస్తున్న కోతుల సమస్యను ఎవరైతే పరిష్కరిస్తారు వారిని గ్రామ సర్పంచిగా గెలిపించుకోవాలని తెలంగాణ డెవలప్మెంట్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం, జై కిసాన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ కలెక్టర్ ఎం.వి.రెడ్డి ఫోరమ్ ఫర్ గుడ్




గవర్నెన్స్ అధ్యక్షులు డాక్టర్ పద్మనాభరెడ్డి పిడిఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ సోషల్ మీడియా ప్రెసిడెంట్ కరుణాకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గ్రామాలను పీడిస్తున్న ముఖ్యమైన కోతుల సమస్యను పరిష్కరించడానికి ఎవరైతే ముందుకు వస్తారు, అలాంటి అభ్యర్థులనిగ్రామ సర్పంచ్ ఎలక్షన్లలో గెలిపించుకోవాలని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అన్ని పార్టీల




నాయకులకు పిలుపునిచ్చారుఎవరైతే సర్పంచ్ స్థానాలకు నిల్చుంటున్నారు వారు కోతుల బాధల నుంచి విముక్తి చేసే ప్రతిజ్ఞ చేస్తారో అలాంటి అభ్యర్థులనే గ్రామ ప్రజలు ఎన్నుకోవాలని వివిధ సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు, రానున్న రోజుల్లో ఈ యొక్క సమస్య పరిష్కారానికై ఉద్యమ రూపంలో ముందుకెళ్తున్నట్టు వివిధ సంస్థ సభ్యులు తెలియజేయడం జరిగింది, అదేవిధంగా ఎవరైతే సర్పంచులుగా రానున్న రోజుల్లో ఎన్నుకోబడతారో వారు తమ యొక్క ఊర్లో కోతుల సమస్యలను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అదేవిధంగా వాళ్ళ నియోజకవర్గ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకొచ్చి తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై పోరాడేంతవరకు కలిసి రావాలని సంస్థ సభ్యులు కోరారు ఈ మీడియా సమావేశంలో రఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు డాక్టర్ పద్మనాభ రెడ్డి గారు పిడిఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ సోషల్ మీడియా ప్రెసిడెంట్ కరుణాకర్ కోతుల బాధితుల సంఘం అధ్యక్షులు రవి నేత రీ టైర్డ్ ప్రొఫెసర్ వాసుదేవ్ గారు గారు, అనిల్ గారు ,సుధాకర్ రెడ్డి గారు అదే విధంగా వివిధ సంస్థ సభ్యులు హాజరు కావడం జరిగింది

## బీసీ అమర వీరుడు సాయి ఈశ్వర్ చారి కి ఘన నివాళులు.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**




అంబేద్కర్ సెంటర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్లో స్వర్ణకారుల సంఘం నాయకులు సాయిశ్వరాచారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ భారీ స్థాయిలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వర్ణకారులు, బీసీ సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొని సాయిశ్వరాచారి గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఐక్యంగా మద్దతు తెలుపుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ “బీసీలంతా ఒకే వేదికపై చేరి, సాయిశ్వరాచారి గారి ఆశయమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే దిశగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కలిసికట్టుగా పోరాటం చేద్దాం. బీసీల హక్కుల కోసం మనమందరం ఏకమవ్వాలి” అన్నారు. చివరగా కార్యక్రమం అంతటా “జోహార్ జోహార్ సాయిశ్వరాచారి” నినాదాలు మార్మోగాయి.

## అచ్చేల్లి గ్రామపంచాయతీ 7వ వార్డులో ప్రజల ఆశలకు ప్రతీకగా శుభం డోంగ్రే

**- : గ్యాస్ సిలిండర్ గుర్తు తో ప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి ముందుకొచ్చిన నాయకుడు**

**-కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

సిర్పూర్(టీ) మండలం అచ్చేల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డులో రాజకీయ వాతావరణం రోజు రోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. ప్రజలు ఆశిస్తున్న మార్పు, అభివృద్ధి,పారదర్శకతకు ప్రతీకగా యువ నాయకుడు శుభం డోంగ్రే బరిలోకి దిగడంతో వార్డులో ఎన్నికల చర్చలు వేడెక్కాయి. ప్రజల మధ్య తిరుగుతూ, సమస్యలు వినుతూ, పరిష్కార మార్గాలు సూచిస్తూ సాగిస్తున్న శుభం ప్రచారం గ్రామంలో విశేష ఆదరణను సంపాదిస్తోంది.

గ్యాస్ సిలిండర్ గుర్తుతో శుభం అభివృద్ధి దీపం వెలిగించబోతున్నాడన్న ఆశ శుభం డోంగ్రే గ్యాస్ సిలిండర్ గుర్తు ఈసారి ప్రజల్లో ప్రత్యేక చర్చకు దారి తీసింది.వంటింటి వెలుగులో వెలసే భోజన



వాసనలా..ప్రతి ఇంటి సుఖసంతోషాలను ప్రతిబింబించే గుర్తుగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.మా ఇంట్లో వెలుగు నింపే ఈ గుర్తు.. మా వార్డులో కూడా అభివృద్ధి వెలుగు నింపుతుందేమో” అని చాలామంది మహిళలు అభిప్రాయపడుతున్నారు.యువ త నుంచి పెద్దల వరకు శుభం ప్రచారంలో పాల్గొంటుండటం వార్డులోని రాజకీయ పరిస్థితులకు కొత్త రంగులు నింపుతోంది.

**ప్రతి ఇల్లు ప్రతి మనసు చేరుకుంటున్న శుభం డోంగ్రే**

ఎన్నికల సందర్భంలో మాత్రమే కాదు, సాధారణ రోజుల్లో కూడా ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తిగా శుభం పేరు నిలిచింది.రోజూ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తూ ఏదైనా అన్యాయం జరిగితే గ్రామ పెద్దలతో మాట్లాడి పరిష్కారం చూపే పాత్రను ఇప్పటికీ పోషిస్తున్నాడు.ప్రజలతో మాట్లాడే తీరు, వినే పద్ధతి, సందేహాలు వెంటనే తీర్చే స్వభావం ఆయనను వార్డులో అత్యంత నమ్మదగిన యువ నాయకుడిగా మార్చిందనడంలో సందేహం లేదు.

**ప్రజల సమస్య నా బాధ్యత” శుభం ధైర్యవచనాలు**

ప్రజలు చెప్పే ప్రతి సమస్యను శుభం డోంగ్రే ఆత్మీయంగా వింటాడు.గ్రామ పెద్దల ముందు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వాధికారుల వద్ద ప్రజల సమస్యలను నెట్టిచెప్పే ధైర్యమే ఆయన ప్రత్యేకత.మీ కోసం నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. ఎన్నికలు గెలవడం కాదు.. మీ నమ్మకాన్ని గెలుచుకోవడం ముఖ్యం” అని ఆయన ప్రజలతో చెప్పిన మాటలు గ్రామంలో విస్తృతంగా ప్రచారం పొందాయి.

**అచ్చేల్లి 7వ వార్డు నూతన దిశగా అడుగులు**

ప్రచారంలో కనిపిస్తున్న ఉత్సాహం, ప్రజల్లో మెల్లగా పెరుగుతున్న నమ్మకం యువతలో కనిపిస్తున్న జోష్ చూస్తుంటే ఈ ఎన్నికలో శుభం డోంగ్రే బలమైన పోటీదారుడిగా ఎదిగారని స్పష్టమవుతోంది. ప్రజలకు పక్కన నిలబడి పోరాడే నాయకుడిగా, సేవకు కట్టుబడిన వ్యక్తిగా ఆయన నిలబడ్డాడని గ్రామస్తులు స్వయంగా చెబుతున్నారు.అభివృద్ధి కావాలంటే మార్పు తప్పదు మార్పుకు శుభమే కారణం కావాలి” అని 7వ వార్డు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## బిసి అమరవీరుడు సాయి ఈశ్వర చారి కి కన్నీటి వీడ్కోలు..

- వేలాది గా తరలివచ్చిన బీసీ నేతలు.
- పార్టీలకతీతంగా కదిలిన బిసి సంఘాల నేతలు.

**జగద్గిరిగుట్ట హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

బీసీ ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన బీసీ సంఘ అమరవీరుడు సాయిశ్వర చారి అంతిమయాత్రకు వేలాదిమంది బీసీ సంఘాల నేతలు అన్ని పార్టీల బీసీ నేతలు నాయకులు తరలివచ్చారు, ఆయన అంతిమయాత్రలో మాజీ స్పీకర్ మధుసూదన చారి తో పాటు మాజీ మంత్రి, శ్రీనివాస్ గౌడ్, బీసీ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్ తో పాటు,



విశ్వకర్మ సంఘం నేతలు, స్వర్ణకారులు పెద్ద ఎత్తున ఈ అంతిమయాత్రలో పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతల వైఖరిపై మండిపడ్డారు ఎంతమంది ప్రాణాలు త్యాగాలు చేస్తే బీసీల రిజర్వేషన్లు అమలు అవుతాయని ప్రశ్నించారు. బీసీకి రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ బిజెపి పార్టీ మోసం చేస్తున్నాయని వారు విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్లను, కొట్లాడి పోరాడి సాధించుకుందామని, ఎవరు ప్రాణత్యాగం చేయొద్దని బీసీ సంఘం నేతలు ప్రతిజ్ఞ చేశారు, సాయి ఈశ్వర చారి అంతిమయాత్రలో బీసీ సంఘ నేతలు అంతా రోదిస్తూ అమర్ రహే సాయిశ్వర చారి అంటూ నినాదాలు చేస్తూ అంతిమయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీసీ సంఘం నేతలు నాయకులు స్వర్ణకార సంఘ నేతలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం డిసెంబర్ 7 2025

# సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**గట్టుప్పల.నవంబర్ 6.తెలుగు వెలుగు**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం, బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల పక్షాన పోరాడే అభివృద్ధి,సంక్షేమ పనుల కోసం పోరాడే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎన్నుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా, ప్రజల కోసం పనిచేసే మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెల్మకన్న సర్పంచ్ ఐదు వార్డులు తేరేటిపల్లి ఐదు వార్డులు పోటీ చేశారని, వీరి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సిపిఎం పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య కర్నాటి సుధాకర్ టేకుమట్ల కృష్ణ పెదగాని నరసింహా కర్నాటి వెంకటేశం ఖమ్మం రాములు వల్లూరిశ్రీశైలం రావుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి కుటుంబానికి అండగా: తెలంగాణ రాజ్యాధికార పార్టీ..

- పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న..
- పార్టీ తరపున 15 లక్షల ఆర్థిక సహాయం..




**జగద్గిరిగుట్ట హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**
బీసీలకు విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో మనస్థాపానికి గురై పెట్రోలు పోసుకుని ఆత్మబలిదానం చేసుకున్న తొలి బీసీ అమరుడు సాయి ఈశ్వరా చారి కుటుంబాన్ని శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హౌస్ అరెస్ట్ చేసిన తర్వాత రిలీజ్ అయిన వెంటనే జగదిరిగుట్ట లోని సాయిచారి ఇంటికి వెళ్లి సాయి చారి కి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ సాయి ఈశ్వర చారి పిల్లల భవిష్యత్తు కోసం పార్టీ తరపున 15 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడటం మా పార్టీ బాధ్యత" అని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర నాయకత్వం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడి నర్సయ్య కాళ్లు మొక్కిన శివన్న

**హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**



మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య బయోపిక్ లో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇవాళ జరిగిన మూవీ పూజా కార్యక్రమం సందర్భంగా ఆసక్తికర సంఘటన జరిగింది. గుమ్మడి నర్సయ్య కాళ్లు మొక్కి హీరో శివన్న ఆశీర్వాదం తీసుకున్నారు. దీంతో ఆయన వ్యక్తిత్వానికి ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక తన బయోపిక్లో నటించేందుకు శివరాజ్ ఒప్పుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని నర్సయ్య తెలిపారు...

# పెళ్లికి వచ్చిన వారికి హెల్మెట్లు



**రాజస్థాన్ ప్రతినిధి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**
రాజస్థాన్లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో ఇచ్చిన రిటర్న్ గిఫ్టులు SM లో వైరల్ అయ్యా యి. అక్కడి కుచామన్ నగరంలో మనోజ్ బర్వాల్ అనే వ్యక్తి తన కూతురు సోనును యశ్ బెద్వాల్ అనే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. వివాహానికి హాజరైన వారికి రిటర్న్ గిఫ్టులుగా హెల్మెట్లు ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ 286 హెల్మెట్లను అందజేయడం పట్ల (SM) ఎస్ఎం లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో భక్తుల జీవితం ఆనందమయం కావాలి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్




**కొంపల్లి, డిసెంబర్ 6: తెలుగు వెలుగు**
కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గజానన అపార్ట్మెంట్స్‌లో విజ్ఞాన భక్తి సారాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "ఇంద్రియ నియంత్రణతో, నిష్ఠతో, శ్రద్ధతో ఆచరించే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది అన్నారు. మండల రోజులపాటు కఠినంగా పాటించే ఈ దీక్ష భక్తులను ఆత్మశ్రద్ధ, ధర్మనిష్ఠ వైపు నడిపిస్తుంది. అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో వెలుగు నిండాలి అన్ని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల కోలాహలం, హారతుల సందడి, స్వామి శరణాల నినాదాలతో కార్యక్రమ స్థలం భక్తిరసపూరితంగా మారింది.

# వారంరోజులుగా శవంతో సహా ఒంటరిగా.. బాధిత కుటుంబానికి అండగా తెలంగాణ పోలీస్

**- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని గుర్తించి, కేసు నమోదు తర్వాత సహాయహస్తం ఎన్జీవో సహకారంతో 'హోమ్ ఫర్ డిసేబుల్' లో చేరుస్తూ మానవత్వం చాటిన పోలీసులు**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు**
దాదాపు వారం రోజుల క్రితం 76 ఏళ్ల వృద్ధుడు స్వామి దాస మరణించిన తరువాత, ఆర్థిక ఇబ్బందులతో, ఎవరిని అడగాలో తెలియని స్థితిలో వారి కుటుంబ సభ్యులు శవంతో కలిసి ఇంట్లోనే ఉండిపోయిన హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. చుట్టుపక్కల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిర్వహించారు. తదనంతరం విచారణలో తెలిసిందేమిటంటేఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతుండటంతోపాటు, ఎవరి వద్ద సహాయం అడగడానికి కూడా సిగ్గు, ఆత్మాభిమానం అడ్డు వచ్చిందని బయటపడింది. వృద్ధుడు మరణించినప్పటి నుంచి వారంలో పైగా ఇంట్లోనే ఉండి, ఎవరితోనూ మాట్లాడని పరిస్థితి కలకలం రేపింది. మానవత్వం మరువని తెలంగాణ పోలీస్ వెంటనే చర్యలు తీసుకుని, ఎన్జీవో సాయంతో బైబిల్ హౌస్ సమీపంలోని " వికలాంగుల ఆశ్రమంలో జాయిన్ చేయడం జరిగింది." లో ఆ కుటుంబాన్ని నిన్న జాయిన్ చేశారు. కేవలం కేసు నమోదు చేసి పక్కకు తప్పుకోకుండా, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తూ పోలీస్ వ్యవస్థ తమ సేవా భావాన్ని మరొకసారి చాటుకుంది."కేవలం కేసులు నమోదు చేయడం, విచారణ మాత్రమే కాదు.. అవసరమైతే అంతకుమించిన సేవ చేయడానికి సిద్ధం" అని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. తెలంగాణ పోలీస్ మానవత్వం మరోసారి వెలుగులోకి వచ్చిన సంఘటనగా ఈ ఘటన చర్చనీయాంశమైంది.

# వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపు కు సర్వే.




**గజ్వేల్ డిసెంబర్ 06 తెలుగు వెలుగు**
దేశవ్యాప్తంగా వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యా మంత్రి త్వ శాఖ అధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు.అందులో బాగాంగా తెలంగాణ రాష్ట్రం లో మున్సిపల్ శాఖ,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంస్థలు సర్వే నిర్వహిస్యున్నాయి శనివారం నాడు గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం లో ప్రారంభ సమావేశం జరిగినది. గజ్వేల్ మున్సిపల్ పరిధలో వెస్ట్ పిక్కర్స్ వ హెయిర్ పిక్కర్స్ పాత ఇనుప సామను,పెపర్ లు కొనుగోలు చేస్తు ఉపాధి పొందుతున్న అసంఘటిత కార్మికులను నమస్తే పథకం ద్వారా గుర్తించి యాప్ లో వివరాలను పొందుపరుస్తున్నామని డిబిఅర్సి సమన్వయ కర్త జాన్ మైఖేల్ తెలిపారు. ఈ పథకం ద్వారా గుర్తించిన కార్మికుల కు భవిష్యత్తు లో ఆరోగ్య భీమా,వారి పిల్లల ఉన్నత చదువులకు స్కాలర్షిప్ లు అందే అవకాశం వుందన్నారు.మా వాలింటర్లు కార్మికుల పని ప్రదేశంలో, ఇంటివద్ద సర్వే చెస్తామని సర్వే ను సద్వినియోగం చెసుకొవాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,డిబిఅర్సి సమన్వయ కర్త హెమ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు,వెస్ట్ పిక్కర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**గజ్వేల్ డిసెంబర్ 06 తెలుగు వెలుగు**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, మాజీ ముఖ్యమంత్రి ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసి, సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామకరణం చేశారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సాయి ఈశ్వర్ చారికి సిపిఐ నివాళులు



**- ఆత్మహత్యలతో హక్కులు రాకపోవు - పోరాటమే మార్గం : సిపిఐ**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6: తెలుగు వెలుగు**
బీసీ రిజర్వేషన్ కోసం ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన సాయి ఈశ్వర్ చారీకి నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు శ్రద్ధాంజలులు ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, ఆత్మహత్యల ద్వారా సమస్యలకు పరిష్కారం లభించదని, హక్కులు సాధించేది కేవలం పోరాటం ద్వారానే అని పేర్కొన్నారు. యువత ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకి పాల్పడరాదని పిలుపునిస్తూ, సాయి ఈశ్వర్ చారీ కుటుంబానికి సిపిఐ పూర్తి అండగా ఉంటుందన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ సహా పలువురు నాయకులు మాట్లాడి, బీసీ హక్కుల కోసం ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, కే. వెంకటేష్, భీమేష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్, సంజీవ్, వంశీ, నరసింహ, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘనంగా ఘన నివాళులు

**తెలుగు వెలుగు జనగాం జిల్లా**




జనగాం జిల్లా చిల్పూర్ మండలం వంగాలపల్లి కరుణాపురం నేషనల్ హైవే దగ్గర వంగా లపల్లి గ్రామ బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా కదుగాయ మమత రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కదుగాయ మమత మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రాసి రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరు పొందాలని ఆశించారు, రాజ్యాంగం లేకుంటే మనము చాలా బీదరికంలో కష్టంలో ఉండే వాళ్ళం నేను ఈరోజు బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానంటే దానికి రాజ్యాంగం యొక్క రిజర్వేషన్ ప్రతిఫలంగానే నాకు ఈ అవకాశం దక్కింది రాజ్యాంగం గురించి ఎంత చెప్పినా తక్కువనే ఆ మహానీయుని మన నివాళులర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా మీడియా కన్వీనర్ కదుగాయా రమేష్ వంగాలపల్లి మాజీ సర్పంచ్ ప్రణీత ప్రదీప్ కుమార్, ధర్మాపురం వంగాలపల్లి ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు వేణు సెలూన్ బాబు శ్రీను రాజు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం**



**గట్టుప్పల .నవంబర్ 6 తెలుగు వెలుగు :**
ఈ నెల 11 న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి నామని జగన్నాధం ఓట్లర్లను కోరారు శనివారం ఇంటింటి ప్రచారం లో తనను ఆశీర్వదించాలని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం కోరారు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి. ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా మా కుటుంబంలా కాపాడుకుంటనాని గట్టుప్పల గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు. మహిళలు తనకు సీరియల్ నెంబర్ 5 లేడి పర్సు గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారం లో దోర్నాల భరద్వాజ్, నామని రాజశేఖర్,పగిల్లా శంకరయ్య,దోర్నాల శ్రవణ్ .పెదగని రాఘవేంద్ర,కర్నాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలు అభివృధి చెందాలంటే,బిజెపి బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలి

**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు**



**తెలుగు వెలుగు :జనగాం జిల్లా**
జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలోబిజెపి బలపరిచిన 1వ వార్డు 9వ వార్డు సభ్యుల అభ్యర్థులు నేరేళ్ల రాజు బుర్ర తిరుపతి గౌడ్ గార్లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)మరియు కిసాన్ మోర్చా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రాజు,మండల కార్యదర్శి బుర్ర స్వప్న,బూత్ అధ్యక్షులు మూల యాకయ్య,బుర్ర రాజాలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం డిసెంబర్ 7 2025

## శబరిమల కు బయలుదేరిన అయ్యప్పస్వాములు



**గట్టుప్పల.నవంబర్6 తెలుగు వెలుగు**
గట్టుప్పల మండల కేంద్రంలో శివాలయం దేవస్థానం లో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి.41 రోజుల పాటు దీక్ష కాలం ముగించుకొని గురుస్వాములచే ఇరుముడి కట్టుకొని స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు అనంతరం శబరిమల కు బయలుదేరారు. అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

## సిద్దిపేట కమిషనరేట్ లో 63వ హోం గార్డుల రైజింగ్ డే నిర్వహణ

–పోలీసు కమిషనర్ విజయ్ కుమార్–

**సిద్దిపేట డిసెంబర్ 06 తెలుగు వెలుగు**
ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అనేక కీలక రంగాల్లో హోం గార్డులు పోలీస్ శాఖకు మద్దతుగా నిలుస్తూ, అంకిత భావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవలతో సమాజానికి విశేష సేవలను అందిస్తున్నా హోం గార్డుల మహోన్నత సేవలకు గుర్తింపు తెలుపుతూ, నేడు సిద్దిపేట సిటీ సాయుధ పోలీసు కార్యాలయంలో 63వ హోం గార్డుల రైజింగ్ డే ను ఘనంగా నిర్వహించడమైనది.మొదటగా ఉదయం పరేడ్‌తో కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ముందుగా హోం గార్డులు పోలీసు కమిషనర్ విజయ్ కుమార్ గౌరవ వందనం సమర్పించారు నేరాల నివారణ లా అండ్ ఆర్డర్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు స్పందన,




అత్యవసర సేవల్లో అసాధారణ కర్తవ్య నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్క హోమ్ గార్డు అధికారి సంపూర్ణ శక్తితో విధులు నిర్వహించాలని కోరడమైనది. ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్, క్రైమ్ డిటెక్షన్, కమ్యూనిటీ పోలీసు విభాగంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం అయినది అనంతరం హోంగార్డ్ అధికారుల నుండి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు కమిషనరేట్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు అందులో భాగంగా మమత



హాస్పిటల్ సిబ్బంది ,కేర్ హాస్పిటల్స్ సిబ్బంది, హెల్త్ ఇన్సూరెన్స్ కోసమని ఆక్సిస్ బ్యాంక్ వారూ పాల్గొన్నారు ఈ హోం గార్డుల రైజింగ్ డే వేడుకలకు అడిషనల్ డిసిపి (అడ్మిన్ ) కుశాల్కర్ , అడిషనల్ డీసీపీ ( ఏ ఆర్ ) సుభాష్ చంద్రబోస్ , ఆర్ ఐ లు కార్తీక్ ,ధరణి కుమార్ ,విష్ణు ప్రసాద్, భరత్ భూషణ్, ఎస్ఐ లు పుష్ప , నిరంజన్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు



**గజ్వేల్ డిసెంబర్ 06 తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యువజన నాయకులు యువత గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా, తెలివితేటలను ఆయుధంగా, న్యాయాన్ని కవచంగా ఎంచుకున్న యోధుదిగా నిలిచారనీ. వివక్షకు వ్యతిరేకంగా ఆయన అవిశ్రాంత పోరాటం చేశారనీ ఆయనను రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారనీ ఆయన రాజ్యాంగంలో న్యాయం, స్వేచ్ఛ సోదరభావం యొక్క విలువలను పొందుపరిచారని తెలియజేశారు భారతదేశ గర్వించి ముద్దుబిడ్డ ప్రపంచ మేధావి భారతదేశం ప్రజాస్వామానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలని అహ్మదిపుర్ గ్రామాల్లో ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు

## సిపిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభలకు శుభారంభం

– రేపటి నుంచి మెదక్ లో మహాసభలు
– కార్మిక హక్కుల కోసం కట్టుబడి పోరాట సంకల్పం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6: తెలుగు వెలుగు**
రేపటి నుంచి మెదక్ పట్టణంలో జరగబోయే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాపూర్ నగర్ సిఐటియు కార్యాలయం వద్ద మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య తదితరులు మాట్లాడుతూఈనెల 7 నుండి 9 వరకు




మెదక్ పట్టణంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం జరిగే బహిరంగ సభలో సిఐటియు కేంద్ర, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత కొంతకాలంగా జరిగిన కార్మిక ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించుకుని రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు లేబర్ కోడ్‌లకు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాడనున్నట్లు ప్రకటించారు. అంతేకాదుజీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాల రద్దు, ఈఎస్ఐ%–%పీఎఫ్ అమలు, కనీస వేతనాల అమలు, వలస కార్మిక చట్టం పటిష్ఠ అమలు, అసంఘటిత రంగ హమాలీలు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత, 60 ఏళ్లు దాటి పనిచేస్తున్న కార్మికులకు కనీసం ?10,000 పెన్షన్, కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు మధు, కనకయ్య, యాదవ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

– అందుబాటులో ఉంట ప్రజలకు సేవ చేస్తా

**గట్టుప్పల.నవంబర్ 6 తెలుగు వెలుగు**
గట్టుప్పల.గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ గీత ఇంటింటి ప్రచారం.ఉంగరం గుర్తుకు తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తమకు ఓటెయ్యాలని పలు వార్డు లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.బిఆర్ఎస్ హయాంలో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు.



## ప్రపంచ గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

– గజ్వేల్ మాజీ శాసనసభ్యు లు నర్సారెడ్డి–
– సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి–
– పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు–

**గజ్వేల్ డిసెంబర్ 06 తెలుగు వెలుగు**
ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాగా, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి, పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని



కొనియాడారు. ముఖ్యంగా దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఆయన ఒకరిని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు విమర్శించారు. అయితే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసినట్లు చెప్పారు. కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో అట్టడుగున నిలిచిన దళిత బహుజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు వివారించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొనగారి రాజు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్,గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అజ్జర్, మాజీ కౌన్సిలర్స్ సమీర్,శేఖర్, కొండల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

– బిఆర్ఎస్ గ్రామశాక అధ్యక్షుడు బండారు చంద్రయ్య

**గట్టుప్పల.నవంబర్6. తెలుగు వెలుగు**
గట్టుప్పల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ ను వార్డుల అభ్యర్థులను గెలిపించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య కోరారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నే గ్రామంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. గ్రామంలో అన్ని వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.డ్రైనేజీ నిర్మాణం విద్యుత్ స్తంభాల ఏర్పాటు గత బీఆర్ఎస్ హయాంలో నే అభివృద్ధి చేశామని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు



## గౌరారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి భాను ప్రసాద్ గౌడ్

**గజ్వేల్ డిసెంబర్ 06 తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అభ్యర్థి తాళ్ళ భానుప్రసాద్ గౌడ్ పోటీలో ఉన్నారు శనివారం గౌరరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి తాళ్ళ భానుప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని,అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించండి అని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. గౌరారం గ్రామ పాత పాలకవర్గం 15 సంవత్సరాలలో నామమాత్రం అభివృద్ధి పనులే చేశారని,



ఒక్కసారి అవకాశం ఇస్తే గౌరారం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , డీ సీ సి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు



గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, మల్లేష్ గౌడ్, బాబు, ప్రవీణ్, నాగేష్,మహేష్, రాజు, నాగరాజు, బాలక్రిష్ణ, రాము, మధు, నరేష్, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అభిరుచులకు వేదికగా సఖి ఎగ్జిబిషన్ ప్రారంభం

**కొంపల్లి, డిసెంబర్ 6: తెలుగు వెలుగు**
కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న “సఖి ఎగ్జిబిషన్” ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన ఆయను మహిళల ఆవిష్కరణలకు, చిన్న వ్యాపారాల అభివృద్ధికి, కొత్త ఉత్పత్తుల పరిచయానికి ఈ విధమైన ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచులు, అవసరాలను నేరుగా తెలుసుకునే అవకాశాన్ని అందించే వేదికలుగా ఇవి పనిచేస్తాయని అన్నారు. తద్వారా స్థానిక వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ హస్తకళలు, డిజైనర్ డ్రెస్సులు, హోమ్ డెకర్, జ్యువెలరీ తదితర విభాగాలతో సఖి ఎగ్జిబిషన్ రెండు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనుంది.



## ఎమ్మార్పీఎస్ - దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు**
ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష ఇప్పటికీ నిలిచిపోకుండా కొనసాగుతున్నాయనే విషయాన్ని తీవ్రంగా ఖండించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలు గడిచినా, సమానత్వం, న్యాయం అనే అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం ప్రజల్లో పూర్తిగా స్థిరపడలేదని



నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. “దళితుడు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అతని మీద దాడులు ఆగడం లేదు” అని పేర్కొన్నారు. ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయి పై బూటు విసరడం రాజ్యాంగ విలువలను అవమానపరచడమే అని వారు వ్యాఖ్యానించారు. మరోవైపు, కోదాడలో జరిగిన లాకప్ డెత్‌లో కంజర్ల రాజేష్ మాదిగ అనే యువకుడి మృతి ఇప్పటికీ దళితులపై జరుగుతున్న అణచివేతలకు సజీవ సాక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా కూడా దళితులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు జరగడం ఆగడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాజ్యాంగ విలువల రక్షణ కోసం సామాజిక ఉద్యమాలు మరింత బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, భూరు రవి మాదిగ, మట్ట నరసింహులు, సీనియర్ దళిత నాయకులు భూదాల విజయభాస్కరరావు, మద్దెల సత్యనారాయణ, హనుమకొండ ప్రేమ్ కుమార్, బాలరాజు, మురళి తదితరులు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం డిసెంబర్ 7 2025

# నా పేరు చెప్పగానే నాగార్జున ఒప్పుకున్నారు



ఒకప్పుడు వరుస సినిమాలు, హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ డైరెక్టర్ రేసులోకి దూసుకొచ్చారు వి.సముద్ర. టాలీవుడ్ యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్ హీరోగా వచ్చిన సింహరాశి సినిమాతో దర్శకుడిగా పరిచయమైన సముద్ర.. తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకోవడంతో పాటు రాజశేఖర్‌కు తిరుగులేని హిట్ అందించారు. ఈ విజయంతో సముద్రకు అవకాశాలు క్యూకట్టాయి. ఆ తర్వాత శివరామరాజు, టైగర్ హరిశ్చంద్రప్రసాద్, సూర్యం, మహానంది, విజయదశమి, ఏవడైతే నాకెంటీ, అధినేత, పంచాక్షరి, సేవాకుడు తదితర చిత్రాలను తెరకెక్కించారు. కానీ దురదృష్టవశాత్తూ వీటిలో చాలా సినిమాలు డిజాస్టర్ కావడం, యంగ్ టాలెంట్ రాకతో వి.సముద్రని తెలుగునాట పట్టించుకునేవారే కరువయ్యారు. తెలుగులో వర్కవుట్ కాకపోవడంతో ఇతర ఇండస్ట్రీలపైనా వి సముద్ర దృష్టి సారించారు. దీనిలో భాగంగా కన్నడంలో దివంగత చిరంజీవి సర్జాగా హీరోగా రణం చిత్రాన్ని తీశారు. దర్శకుడిగానే కాకుండా రెయిన్ బో సినిమాలో నటుడిగానూ కనిపించారు. ఆ తర్వాత ఏ సినిమాకు దర్శకత్వం వహించడం కానీ, నటించడం కానీ చేయలేదు. అలా క్రమంగా సినీ పరిశ్రమకు దూరమయ్యారు వి సముద్ర. ఇటీవల వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆయన తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ పంచాక్షరి సినిమా సమయంలో కింగ్ అక్కినేని నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సముద్ర. పంచాక్షరి సినిమా డీలే అయ్యిందని వార్తలు వచ్చాయి.. కానీ అది నిజం కాదు. ఆ అమ్మాయి అనుష్క అరుంధతి చేశాక ఎవరికీ చేయలేదు, డేట్స్ ఇవ్వలేదు. చంద్రకి (నాగార్జున పర్సనల్ మేకప్‌మెన్) మాట ఇచ్చింది. చంద్రకు ఇండస్ట్రీలో చాలామంది దర్శకులతో పరిచయాలు ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ బ్యాచ్ మొత్తం పరిచయమే.. కృష్ణవంశీ, పూరీ ఇలా చాలామంది ఉన్నారు. అరేయ్ ఒరేయ్ అనుకునే బ్యాచ్ వీళ్లంతా. నేను నాగార్జున గారి డేట్స్ ట్రై చేసేవాడిని. నాగార్జున గారితో తిరిగేవాడిని, అప్పటికి చంద్రగారితో పరిచయం. ఏది ఉన్నా ఈయనతోనే కలిసేవాళ్లం. నేను డైరెక్టర్ అయ్యాక సినిమాలు చేస్తుండగా.. ఇప్పుడున్న వాళ్లు నా మాట వినరు, సముద్ర అయితే మంచోడు .. మాట వింటాడని నాగార్జున గారికి విషయం చెప్పాడు అని వి సముద్ర తెలిపారు. సముద్ర చాలా మంచోడు.. సముద్రని పెట్టుకోమని చంద్రకి నాగార్జున గారు చెప్పారు. అయితే సముద్రని ఒకసారి నన్ను కలవమను అని చెప్పారట. ఆ సమయంలో నాగార్జున.. కేడీ సినిమా షూటింగ్ గోవాలో జరుగుతోంది. ఇక్కడికి తీసుకొచ్చేయ్ సముద్రని అని నాగార్జున చెప్పడంతో నేను, చంద్ర కలిసి గోవాలో సెట్‌లో ఆయనను కలిశాం. అప్పుడు నాగార్జున ఒక్కటే అన్నారు.. శ్యాంప్రసాద్ రెడ్డి అరుంధతి తీశాడు.. ఆయన పెద్ద ప్రొడ్యూసర్. ఇక్కడుంది చంద్ర.. నా మేకప్‌మెన్ అంత ప్రొడ్యూసర్ కాదు. వీడి లైఫ్ జాగ్రత్త.. అంత బడ్జెట్ పెట్టించకుండా, ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తగా చేయ్.. ఏదైనా ఇబ్బంది ఉంటే నాతో చెప్పు అని ఈ ఒక్క మాటే చెప్పారు. కథ రెడీ అయ్యాక ఒకసారి చెప్పమని అన్నారు అని వి సముద్ర గుర్తుచేసుకున్నారు.


## ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు





బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా.. కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా.. మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత..

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో–ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబీ' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.






## ధనుష్ 100 కోట్ల మార్క్

బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా... వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా..6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది.. ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా..ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం




టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది. ఈ పరిణామాలతో బాలయ్య అభిమానుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.




## ఓటీటీలోకి ధూల్ పేట్ పోలీస్ స్టేషన్

డిజిటల్ రంగంలో 100 శాతం వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతోంది ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా . ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్ని సూపర్‌హిట్ సినిమాలు, థ్రిల్లింగ్ సస్పెన్స్ వెబ్ సిరీస్?లను సినీ ప్రియులకు అందించింది. అలాగే అన్‌స్టాపబుల్ అంటూ టాక్‌షోలు, తెలుగు ఇండియన్ ఐడల్ సింగర్ సింగింగ్ షోలను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు అదిరిపోయే వెబ్ సిరీస్ లను అందించింది ఆహా. ఇక ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఆహాలో ఇప్పటికే ఎన్నో రకాల వెబ్ సిరీస్ టాప్ లో దూసుకుపోతున్నాయి. తాజాగా ఓ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ అందుబాటులోకి వచ్చింది.ఆ సిరీస్ మరేదో కాదు ధూల్ పేట్ పోలీస్ స్టేషన్. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ సిరీస్ పై అభిమానుల్లో ఆసక్తి పెంచేశాయి. నేటి నుంచి ఈ సిరీస్ ప్రేక్షకులకు ఆహాలో అందుబాటులోకి వచ్చింది. ఇంట్రెస్టింగ్ స్టోరీతో ఈ సిరీస్ తెరకెక్కిందని అంటున్నారు.తమిళ యాక్టర్స్ అశ్విన్, శ్రీతు కృష్ణన్, గురు ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ కు జస్విని దర్శకత్వం వహించారు. ఆసక్తికరమైన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిరీస్.. ఈ శుక్రవారం( నేటి నుంచి) తెలుగు, తమిళంలో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అలానే ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు కొత్త ఎపిసోడ్ రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో నేడు ( శుక్రవారం) ఓ ఎపిసోడ్ ను రిలీజ్ చేశారు. ఇక ధూల్ పేట్ అనే ఊరిలో ఓ రోజు రాత్రి మూడు హత్యలు జరుగుతాయి. వీటిని దర్యాప్తు చేసేందుకు ఓ ఏసీపీని అపాయింట్ చేస్తారు. అతను నేరస్థులను పట్టుకోలేకపోతాడు. దీంతో మరో ఏసీపీని కూడా కేసుని దర్యాప్తు చేసేందుకు నియమిస్తారు. తర్వాత ఏమైంది? అసలు ఆ హత్యలు చేసింది ఎవరు.? ఎందుకు అనేది సిరీస్ లో చూడాల్సిందే..